# అణు శక్తితో శాంతి కపోతాలను ఎగిరేద్దాం?!

## 06 ఆగష్టు 'హిరోషిమా దినం' సందర్భంగా

ప్రపంచ శాంతి పునాదిగా, ప్రపంచ కుగ్రామ సమగ్రాభివృద్ధికి ఊతం ఇచ్చేవిగా శక్తి వనరులు ఉండాలి. రెండవ ప్రపంచ యుద్ధ సమయంలో 06 ఆగష్టు 1945న ఉదయం 8:15 గంటల సమయంలో 'మాన్‌హట్టన్ ప్రాజెక్ట్' రూపంలో అమెరికా బి-29 బాంబర్ సహాయంతో ప్రయోగించిన 'లిటిల్ బాయ్' అనబడే 5 టన్నుల ఆటమ్ బాంబు తాకిడికి జపాన్‌లోకి పారిశ్రామిక, మిలిటరీ కేంద్రమైన 'హిరోషిమ' నగరం నేలమట్టం కావడం మానవాళి చరిత్రలో చీకటి ఘటనగా నిలుస్తున్నది. మూడు రోజుల అనంతరం 09 ఆగష్టున సముద్రతీర పారిశ్రామిక, మిలిటరీ 'నాగసాకి' నగరంపై మరో ఆటమ్ బాంబు వేయడంతో జరిగిన మానవ, ఆస్తి విధ్వంసం అంచనాలకు అందనంత అధికంగా నమోదు అయ్యింది. ఈ ఆటమ్ బాంబుల తాకిడికి 3.5 లక్షల వరకు అమాయక జపనీయులు మరణించగా, 35,000లకు పైగా గాయపడడం, 60,000లకు పైగా క్షతగాత్రులు రేడియేషన్, తీవ్రంగా కాలిన గాయాలతో నరకం అనుభవించారు. హిరోషిమ నగరం దాదాపు 70 శాతం పైగా నేలమట్టం కావడంతో ప్రపంచానికి అణుశక్తి తీవ్రత ఎంత ఉంటుందో అప్పుడు అర్థం అయ్యింది. నగరంలోని 90,000 భవనాల్లో దాదాపు 65,000 భవనాలు నేలమట్టం అయ్యాయని తెలుస్తున్నది. నాగసాకి నగరంపై 09 ఆగష్టు 1945న ప్రయోగించిన 'ఫాట్ మ్యాన్' ఆటమ్ బాంబు విధ్వంసంతో జపాన్ ఓటమిని అంగీకరించడం, ప్రపంచ యుద్ధం-2 కొద్ది రోజుల్లోనే ముగిసిపేవడం వెంట వెంటనే జరిగి పోయాయి.

06 ఆగష్టు 2021 రోజున ప్రపంచ దేశాలు 76వ 'హిరోషిమ దినం' పాటిస్తూ, అణు పరమాణు శక్తులను మానవాళి శాంతి సంక్షేమాలకు మాత్రమే వాడాలని, విధ్వంసం కోసం దుర్వినియోగం చేయవద్దంటూ పలు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తాయి. ఈ రోజున హిరోషిమ నరగంలోని 'శాంతి వనం'లో ప్రధాన కార్యక్రమం నిర్వహిస్తారు. నాటి ఆటమ్ బాంబు దెబ్బకు నేటికీ కోలుకోని జపనీయులు కసితో శాంతియుత మార్గాల్లో అభివృద్ధి దిశగా పయనించడం, అగ్ర రాజ్యంగా నిలవడం ఆశ్చర్యాన్ని కలిగిస్తూనే, ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలుస్తున్నది. అణుశక్తిని విధ్వంసం కోసం వాడవద్దంటూ ప్రచారం నిర్వహించే సమయం ఆసన్నమైంది. రెండవ ప్రపంచ యుద్ధ సమయంలో జర్మనీ ఓటమిని అంగీకరించినప్పటికీ జపాన్ పోరాటం చేయడానికే నిర్ణయించడంతో, జపాన్‌ను ఓడించడానికి అమెరికా పన్నిన కుయుక్తిగా ఆటమ్ బాంబు ప్రయోగం జరిగిందని తెలుస్తున్నది.

నేడు ఆధునిక డిజిటల్ అందాలు అద్దుకున్న జపాన్‌లో 1945 కాలపు రెండవ ప్రపంచ యుద్ధం మిగిల్చిన మానని గాయాలు, చేదు అనుభవాలు గుర్తుకు వస్తున్నాయి. 06 ఆగష్టు 2021న 'హిరోషిమ దినం' రోజున కనీసం ఒక నిమిషం నిశ్శబ్దం పాటిస్తూ, ప్రాణాలు కోల్పోయిన అమాయకుల ఆత్మకు శాంతి కలిగించే ప్రయత్నం చేయాలని విజ్ఞులు అంటున్నారు. ఇలాంటి అణు బాంబు ప్రయోగాల ఫలితంగా ప్రచ్ఛన్న యుద్ధాలకు బీజాలు పడ్డాయనడంలో అతిశయోక్తి లేదు. అణ్వాయుధాలను వినాశనానికి వాడకూడదనే నినాదంతో ప్రతి ఏట 29 ఆగష్టున 'అంతర్జాతీయ అణు పరీక్షల వ్యతిరేక దినం' పాటించాలని ఐరాస తీర్మానించడం హర్షదాయకం. హిరోషిమ దినాన్ని మరో విధంగా 'ఆంటీ-న్యూక్లియర్ దినం' లేదా 'హిరోషిమ శాంతి దినం'గా కూడా పిలవడం అర్థవంతంగా ఉన్నది. ప్రపంచ దేశాలు గెలుపోటములు, ఆదిపత్య ధోరిణిలు పక్కన పెట్టి శాంతి స్థాపన దిశగా ఆలోచనలు, ఆచరణాత్మక, సర్వ మానవ అంగీకార అడుగులు వేయాలని ప్రపంచ మానవాళి కోరుకుంటున్నది.



- డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి
99497 00037

# డిజిటల్ పరిష్కారం

న్యూఢిల్లీ ఆగష్టు 5: ఉద్యమ్, ఇ-శ్రమ్, నేషనల్ కెరీర్ సర్వీసెస్ (ఎన్‌సిఎస్) పోర్టల్‌ను, ఆత్మనిర్భర్ స్కిల్డ్ ఎంప్లాయీస్, ఎంప్లాయర్ మ్యాపింగ్ పోర్టల్‌ను (ఏఎస్ఇఇఎం) అనుసంధానం చేస్తామని 1 ఫిబ్రవరి 2022న గౌరవనీయ ఆర్థిక మంత్రి తన బడ్జెట్ ప్రకటనలో పేర్కొన్నారు. వాటి పరిధి విస్తరిస్తుందని, ఇప్పుడు అవ్వి సజీవ, ఆర్గానిక్ డాటాబేస్ పోర్టళ్ళుగా పని చేస్తూ, ప్రభుత్వం నుంచి పౌరుడు (జి2సి), వ్యాపారం నుంచి వినియోగదారుడు (బి2సి), వ్యాపారం నుంచి వ్యాపారం (బి2బి) సేవలు అందిస్తాయి.

ఈ సేవలు ఆర్థిక వ్యవస్థను మరింత క్రమబద్ధీ కరించి, అందరికీ వ్యాపార అవకాశాలను పెంచాలనే లక్ష్యంతో రుణాల సులువు చేయడం, స్కిల్లింగ్, నియామకాలకు సంబందించిన సేవలను అందిస్తుంది.

నేషనల్ కెరీర్ సర్వీస్ (ఎన్‌సిఎస్), ఇ-శ్రమ్, ఉద్యమ్, ఏఎస్ఇఇఎం పోర్టళ్ళ విలీనీకరణను సులభతరం చేయడానికి నోడల్ మంత్రిత్వ శాఖ అయిన ఎంఎస్ఎంఇ కిందఒక సలహా కమిటీని ఏర్పాటు చేసినట్టు కార్మిక ఉపాధి మంత్రిత్వ శాఖ వెల్లడించింది. నేటి వరకు, ఎన్ సిఎస్ పోర్టల్, ఇ-శ్రమ్ పోర్టళ్ళ విలీనీకరణ పూర్తి అయింది.

అదనంగా, ఎంఎస్ఎంఇల డిజిటలైజేషన్‌ను పెంచేందుకు ఉద్యమ్ రిజిస్ట్రేషన్ పోర్టల్, జిఇఎం, టిఆర్ఇడిఎస్, ఎంఎస్ఎంఇమార్ట్. కామ్, ఎంఎస్ఎంఇ సంబంధ్, ఎంఎస్ఎంఇ సమాధాన్ పోర్టళ్ళ వంటి వివిధ కార్యక్రమాలను ప్రభుత్వం నడుపుతోంది.

ఈ సమాచారాన్ని లోక్‌సభలో అడిగిన ఒక ప్రశ్నకు గురువారం నాడు లిఖితపూర్వక సమాధానం ఇస్తూ సూక్ష్మ, చిన్న, మధ్యతరహా వ్యాపారల సహాయ మంత్రి శ్రీభాను ప్రతాప్ సింగ్ వర్మ వెల్లడించారు.

# ఖాదీ కోసం సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్

న్యూఢిల్లీ ఆగష్టు 5: భారతీయ, అంతర్జాతీయ మార్కెట్లలో అత్యున్నత నాణ్యత కలిగి బేధం చూపగల ఖాదీ ఉత్పత్తులను ప్రభావవంతంగా రూపకల్పన, ఉత్పత్తి, మార్కెట్ చేయడానికి తోడ్పడేందుకు భారత ప్రభుత్వం ఖాదీ, గ్రామీణ పరిశ్రమల కమిషన్ (కెవిఐసి) ద్వారా నేషనల ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫ్యాషన్ టెక్నాలజీ (నిఫ్ట్), న్యూఢిల్లీ సాంకేతిక మద్దతుతో నిఫ్ట్ ఢిల్లీ (హబ్ సెంటర్) దాని నాలుగు ఉపకేంద్రాలైన గాంధీనగర్, కోల్‌కతా, షిల్లాంగ్, బెంగుళూరులలో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఫర్ ఖాదీ (సిఒఇకె)ని ఏర్పాటు చేస్తోంది. ఈ ప్రాజెక్టు కింద, ఖాదీ సంస్థలు ప్రతికృతి చేయడానికి వీలుగా సిఒఇకె ఒక నాలెడ్జ్ పోర్టల్ ఫర్ ఖాదీని ఏర్పాటు చేసి నమూనాలు,లక్షణాలతో స్కెచ్‌లను వారు చూసేందుకు వీలుగా అప్‌లోడ్ చేస్తోంది.

### ప్రాజెక్టు లక్ష్యాలు :

ఫ్యాషన్ సరళులకు/ రుతువులవారీగా రంగుల సూచనలతో నూతన వస్త్రాలను/ ఉత్పత్తులను సృష్టించడం.

జాతీయ, అంతర్జాతీయ మార్కెట్లలో ఉన్నత స్థాయి వర్గాలకు ఖాదీ వస్త్రాల, దుస్తుల నాణ్యత ప్రమాణాల ప్రచారం

నూతన ఖాదీ వస్త్రాలు, ఉత్పత్తుల చుట్టూ ఆసక్తికరమైన ఇతివృత్తాలను సృష్టించి బ్రాండింగ్, పబ్లిసిటీ చేయడం.

నూతన ఖాదీ ఉత్పత్తులకు విజువల్ వాణిజ్యం, ప్యాకేజింగ్.

ఖాదీ ఫ్యాషన్ షోలు, ప్రదర్శనలలో ఏర్పాటు చేయడం లేదా పాలు పంచుకోవడం ద్వారా అంతర్జాతీయ స్థాయిలో అందుబాటులోకి తేవడాన్ని పెంచడం.

దేశవ్యాప్తంగా పని చేస్తున్న ఖాదీ సంస్థలను బలోపేతం చేసేందుకు సిఒఎకె కింద తీసుకున్న చర్యల వివరాలు అనుబంధంలో చూడవచ్చు.

సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఫర్ ఖాదీని ఏర్పాటు చేసేందుకు మంత్రిత్వ శాఖ రూ. 20.00 కోట్లను కేటాయించగా, అందులో 15.00 కోట్లు విడుదలయ్యాయి.






# గుజరాత్‌లోని ధరంపూర్‌లో గల శ్రీమద్ రాజ్ చంద్ర మిశన్‌లో వివిధ పథకాలకు శంకుస్థాపన చేసిన ప్రధాన మంత్రి

న్యూఢిల్లీ ఆగష్టు 5: ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ గుజరాత్ లోని వల్ సాడ్ జిల్లా ధరంపూర్ లో శ్రీమద్ రాజ్ చంద్ర మిశన్ కు చెందిన వివిధ ప్రాజెక్టుల లో కొన్నింటిని వీడియో కాన్ఫరెన్స్ మాధ్యమం ద్వారా ప్రారంభించడం తో పాటు, మరికొన్ని ప్రాజెక్టుల కు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమం లో పాలుపంచుకొన్నవారి లో గుజరాత్ ముఖ్యమంత్రి శ్రీ భూపేంద్ర భాయి పటేల్ కూడా ఉన్నారు.

సభికుల ను ఉద్దేశించి ప్రధాన మంత్రి ప్రసంగిస్తూ, ఆసుపత్రి పథకాలు అనేవి సమాజం లో మహిళల కు మరియు ఇతర ఆపన్న వర్గాల కు గొప్ప సేవ గా రుజువవుతాయి అని పేర్కొన్నారు. శ్రీమద్ రాజ్ చంద్ర మిశన్ అందిస్తున్న నిశ్శబ్ద సేవా భావన ను ఆయన ప్రశంసించారు.

ఈ మిశన్ తో తనకు ఉన్నటువంటి దీర్ఘకాలిక అనుబంధాన్ని ప్రధాన మంత్రి గుర్తుకు తెచ్చుకొంటూ, మరం యొక్క సేవ ను ప్రశంసించారు. ఈ విధమైనటువంటి కర్తవ్య పరాయణత్వం, 'ఆజాదీ కా అమృత్ మహోత్సవ్' ను జరుపుకొంటున్న ప్రస్తుత తరుణం లో ఎంతో అవసరమైంది గా ఆయన పేర్కొన్నారు. గుజరాత్ లోని గ్రామీణ ప్రాంతాల లో ఆరోగ్య సంరక్షణ రంగం లో పూజ్య గురుదేవుల నాయకత్వం లో శ్రీమద్ రాజ్ చంద్ర మిశన్ చేసినటువంటి ప్రశంసాపాత్రమైన కార్యాల పట్ల ప్రధాన మంత్రి సంతోషాన్ని వ్యక్తం చేశారు. పేదల కు సేవ చేయాలి అనేటటువంటి ఈ మిశన్ యొక్క వచనబద్ధత, నూతన ఆసుపత్రి ద్వారా బలోపేతం అయింది అని ఆయన అన్నారు. ఈ ఆసుపత్రి మరియు పరిశోధన కేంద్రం తక్కువ ఖర్చు లో నాణ్యమైనటువంటి ఆరోగ్య సంరక్షణ ను అందరికీ అందుబాటు లోకి తీసుకు వస్తుంది. "ఇది 'అమృత కాలం' లో ఒక ఆరోగ్యవంతమైన భారతదేశం అనే దృష్టి కోణాని కి శక్తిని సంతరిస్తుంది. అంతేకాకుండా, ఆరోగ్య సంరక్షణ రంగం లో 'సబ్ కా ప్రయాస్' ('అందరి ప్రయత్నాలు') అనే భావన ను కూడా బలపరుస్తుంది" అని ఆయన అన్నారు.

"దేశం 'ఆజాదీ కా అమృత్ మహోత్సవ్' లో భారతదేశాన్ని బానిసత్వ సంకెళ్ళ నుంచి బయటకు తీసుకు రావడం కోసం కృషి చేసిన తన సంతానాన్ని స్మరించుకొంటోంది. ఈ దేశ చరిత్ర లో శ్రీమద్ రాజ్ చంద్ర గారు వంటి ఒక రుషి యొక్క ఘనమైన తోడ్పాటు కూడా ఒక భాగం గా ఉంది" అని ప్రధాన మంత్రి స్పష్టం చేశారు. శ్రీ రాజ్ చంద్ర జీ అంటే గాంధీ మహాత్ముడి కి ఎంతో అభిమానం అని ఆయన వివరించారు. శ్రీమద్ పక్షాన అనేక కార్యాల ను కొనసాగిస్తూ వచ్చినందుకు గాను శ్రీ రాకేశ్ గారి కి ప్రధాన మంత్రి తన కృతజ్ఞత ను వ్యక్తం చేశారు.

మహిళలు, ఆదివాసీలు, ఇంకా ఆదరణ కు నోచుకోకుండా మిగిలిపోయిన వర్గాల వారికి సాధికారిత ను కల్పించడం కోసం తమ జీవితాల ను అంకితం చేసినటువంటి వ్యక్తులు దేశ అంతఃసాక్షిని సజీవం గా ఉంచుతున్నారని ప్రధాన మంత్రి అన్నారు. సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్స్ ఫార్ విమెన్ ను స్థాపించే క్రమం లో ఒక పెద్ద అడుగు వేయడాన్ని గురించి ప్రధాన మంత్రి ప్రస్తావిస్తూ, విద్య ద్వారా, నైపుణ్యాల ద్వారా కుమార్తెల సశక్తీకరణ జరగాలి అని శ్రీమద్ రాజ్ చంద్ర గారు గట్టి గా చెప్పేవారు అని ప్రధాన మంత్రి అన్నారు. చిన్న వయస్సు లోనే మహిళల కు సాధికారిత కల్పించాలి అనే విషయమై శ్రీమద్ గారు ఎంతో చిత్తశుద్ధి తో మాట్లాడేవారు. 'ఆజాదీ కా అమృత్ మహోత్సవ్' తరుణం లో దేశం లోని మహిళా శక్తి ని జాతీయ శక్తి రూపం లో ముందు వరుస లోకి తీసుకు రావడం అనేది మన అందరి మీద ఉన్న బాధ్యత అని ప్రధాన మంత్రి అన్నారు.

సోదరీమణులు మరియు పుత్రికలు వారి జీవితాల లో ముందంజ వేయడం లో వారికి అడ్డువస్తున్న ప్రతి ఒక్క అంశాన్ని తొలగించడం కోసం కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తోంది అని ప్రధాన మంత్రి వ్యాఖ్యానించారు. భారతదేశం ప్రస్తుతం అనుసరిస్తూ ఉన్నటువంటి ఆరోగ్య విధానం మన చుట్టుపక్కల నివసిస్తున్నటువంటి ప్రతి ఒక్క జీవి యొక్క ఆరోగ్యం గురించి పట్టించుకొంటోంది అని కూడా ప్రధాన మంత్రి పేర్కొన్నారు. భారతదేశం ఒక్క మానవుల కోసమే కాకుండా, పశువుల కోసం కూడాను జాతీయ స్థాయి టీకాకరణ ప్రచార ఉద్యమాన్ని నిర్వహిస్తోంది అని ఆయన తెలియ జేశారు.

ప్రాజెక్టు ను గురించిన వివరాలు

వల్ సాడ్ లోని ధరంపుర్ లో శ్రీమద్ రాజ్ చంద్ర ఆసుపత్రి కోసం సుమారు 200 కోట్ల రూపాయలు ఖర్చు అయింది. 250 పడకల సామర్థ్యం కలిగిన మల్టి స్పెశాలిటి హాస్పిటల్ ఇది. దీని లో అత్యధునాతనమైనటువంటి వైద్య సంబంధి మౌలిక సదుపాయాలు ఉన్నాయి. అవి ప్రపంచ శ్రేణి తృతీయ స్థాయికి చెందిన వైద్య చికిత్సల ను అందించగలవు; ప్రత్యేకించి గుజరాత్ లోని దక్షిణ ప్రాంత ప్రజల కు దీని వల్ల ప్రయోజనం సిద్ధించనుంది.

శ్రీమద్ రాజ్ చంద్ర ఏనిమల్ హాస్పిటల్ ను 150 పడకల సదుపాయం కలిగివుండేదిగా తీర్చిదిద్దేందుకు ఇంచుమించు 70 కోట్ల రూపాయల వ్యయం తో నిర్మించడం జరుగుతుంది. ఈ ఆసుపత్రి కి అగ్ర శ్రేణి సదుపాయాల ను సమకూర్చడం తో పాటుగా పశు వైద్యులు మరియు అనుబంధ సిబ్బంది తో కూడిన ఒక జట్టు ను ప్రత్యేకం గా సమకూర్చనున్నారు. ఈ ఆసుపత్రి పశువుల పోషణ కు మరియు సంరక్షణ కు అటు సాంప్రదాయిక వైద్యాన్ని, ఇటు సమగ్రమైన చికిత్సల ను కూడా అందిస్తుంది.

శ్రీమద్ రాజ్ చంద్ర సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్స్ ఫార్ విమెన్ ను 40 కోట్ల రూపాయల అంచనా వ్యయం తో నిర్మించడం జరుగుతుంది. దీనిలో వినోద కార్యక్రమాల కు ఉద్దేశించిన సదుపాయాలు, స్వీయ వికాసం సంబంధి సమావేశాల కు తరగతి గదులు, విశ్రాంతి ప్రదేశాలు ఉంటాయి. దీనిలో 700కు పైగా ఆదివాసి మహిళల ను నియమించుకోవడం జరుగుతుంది; అంతేకాక తరువాత తరువాత వేల మంది కి ఈ కేంద్రం ఉపాధి ని అందిస్తుంది.

# ఊరు-మన బడి పనులను వేగవంతంగా పూర్తి చేయాలి...!-జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్.



సంగారెడ్డి, ఆగష్టు 05 (నేటి నిజం ప్రతినిధి)జిల్లాలో మన ఊరు- మన బడి కార్యక్రమం కింద చేపట్టిన పనులను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ సంబంధిత అధికారులను ఆదేశించారు.

గురువారం నాడు కలెక్టర్ కార్యాలయంలో విద్యాశాఖ మరియు ఇంజనీరింగ్ శాఖ అధికారులతో మన ఊరు - మన బడి / మన బస్తీ - మన బడి పనుల పురోగతిపై సమీక్షించారు.

ఎగ్జిక్యూటివ్ ఏజెన్సీ వారిగా ఇప్పటివరకు పూర్తి అయిన పనులు, ప్రస్తుతం పురోగతిలో ఉన్న పనులు, , టెండర్ ప్రక్రియలో ఉన్న పనులు,జాప్యానికి గల కారణాలు, తదితర అంశాలపై సంబంధిత ఎగ్జిక్యూటివ్ ఇంజనీరింగ్ ఏజెన్సీలు,విద్యా శాఖ అధికారులతో సమీక్షించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మన ఊరు మనబడి ప్రభుత్వ ప్రతిష్టాత్మకమైన కార్యక్రమమని ,ఆయా ఇంజనీరింగ్ అధికారులు ప్రత్యేక శ్రద్ధతో త్వరితగతిన పనులు పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు.

పురోగతిలో ఉన్న పనులు వారంలోగా పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రారంభం కాని పనులు వెంటనే ప్రారంభించి వేగవంతంగా, నాణ్యతతో పూర్తిచేయాలని, టెండర్ స్టేజీలో ఉన్న పనులకు సంబంధించి టెండర్ ప్రక్రియ పూర్తి కావాలని ఇంజనీరింగ్ శాఖాధికారులను ఆదేశించారు.

పనుల జాప్యంపై కలెక్టర్ అసంతృప్తిని వ్యక్తం చేశారు. కంది,

ఆయా పనులకు సంబంధించి ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఆయా ఏజెన్సీల తో సమన్వయం చేసుకొని పనులు త్వరితగతిన పూర్తయ్యేలా చూడాలని జిల్లా విద్యాధికారి రాజేష్ కు ఆదేశించారు.

మన ఊరు - మన బడి కార్యక్రమంలో చేసే ప్రతీ పనికి సరైన నాణ్యత ప్రమాణాలు పాటించాలని, నాణ్యత విషయంలో రాజీ పడవద్దన్నారు. అన్ని పనులకు సంబంధించి వచ్చేవారంలోగా పురోగతి ఉండాలని స్పష్టం చేశారు.

ఈ సమీక్షలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజర్షి షా, జిల్లా విద్యాధికారి నాంపల్లి రాజేష్, పంచాయతీ రాజ్ , ఆర్ అండ్ బి, టి.ఎస్.ఈ.డబ్ల్యూ. ఐ.డి.సి, ఇరిగేషన్ , పబ్లిక్ హెల్త్ శాఖల ఈ ఈ లు ,ఆయా ఇంజనీరింగ్ శాఖల డి.ఈ.ఈ.లు,తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణమ్మ పరవళ్లు శ్రీశైలం జలాశయం గేట్లు ఎత్తివేత

అమరావతి, ఆగష్టు 5: ఎగువన కురుస్తున్న భారీ వర్షాలతో శ్రీశైలం జలాశయానికి భారీగా వరద నీరు వచ్చి చేరుతోంది. దీంతో శ్రీశైలం జలాశయం నిండుకుండలా మారింది. డ్యాంలో కనిష్ట స్థాయిలో నీటిని నిలువ చేసుకుని ఐదు గేట్ల ద్వారా దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. స్పిల్ వే ద్వారా విడుదలైన నీరు నురగలు కక్కుతూ సాగర్ వైపు పరుగులు తీస్తుంది. ఇక ఇదే సమయంలో శ్రీశైలం డ్యామ్ కు ఎగువ జూరాల నుంచి 1.48 లక్ష క్యూసెక్కులు, సుంకేసుల బ్యారేజ్ 77,919 క్యూసెక్కులు, హంద్రీ నుంచి 250 క్యూసెక్కులు శ్రీశైల జలాశయానికి వచ్చి చేరుతుంది. శ్రీశైలం జలాశయం పూర్తిస్థాయి నీటి మట్టం 885 అడుగులు. కాగా ప్రస్తుత నీటిమట్టం 884.10 అడుగులుగా ఉంది. ఇక జలాశయం పూర్తిస్థాయి నీటి నిల్వ 215.807 టీఎంసీలకు గాను, ప్రస్తుత నీటి నిల్వ 210.5133 టీఎంసీలుగా ఉంది. కుడి ఎడమ జల విద్యుత్ కేంద్రాల్లో కొనసాగుతున్న విద్యుత్ ఉత్పత్తికి గాను ఏపీ పరిధిలో 31299 క్యూసెక్కులు, తెలంగాణ విద్యుత్ కేంద్రం నుంచి 31,784 క్యూసెక్కుల నీరు విడుదలవుతుంది. ఇక గేట్ల ద్వారా 1,39,365 క్యూసెక్కుల నీరు దిగువకు వెళ్తుంది. మొత్తంగా శ్రీశైలం జలాశయం నుంచి 2.01 లక్షల నీరు విడుదలవుతుంది. శ్రీశైలం డ్యాం నుంచి దిగువకు నీటిని విడుదల చేయడంతో జలాశయం వద్ద పర్యాటకుల శోభ నెలకొంది. డ్యాం నుంచి విడుదలవుతున్న నీటి పరవళ్లను తిలకించేందుకు పర్యాటకులు పోటెత్తారు.

# వివో మొబైల్ ఇండియా ప్రై. లి. 2,217 కోట్ల కస్టమ్స్ సుంకం ఎగవేతను డి ఆర్ ఐ గుర్తించింది

న్యూఢిల్లీ ఆగష్టు 5: వివో మొబైల్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ (ఇకపై వివో ఇండియా'గా పిలుస్తారు) పై నిర్వహించిన విచారణ లో డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ (ఆఖీఐ) దాదాపు రూ. 2,217 కోట్ల కస్టమ్స్ సుంకం ఎగవేతను గుర్తించింది.

వివో మొబైల్ ఇండియా చైనా లోని గ్వాంగ్‌డాంగ్ కి చెందిన వివో కమ్యూనికేషన్ టెక్నాలజీ కం. లి., అనుబంధ సంస్థ. ఈ కంపెనీ తయారీ, అసెంబ్లింగ్, టోకు వాణిజ్యం అలాగే మొబైల్ హ్యాండ్‌సెట్‌లు మరియు ఉపకరణాల పంపిణీ వ్యాపారం చేస్తుంది.

ఈ విచారణ లో భాగంగా, వివో ఇండియా ఫ్యాక్టరీ ప్రాంగణంలో డి ఆర్ ఐ అధికారులు సోదాలు నిర్వహించారు. ఈ సోదాల్లో వివో ఇండియా మొబైల్ ఫోన్ల తయారీ కోసం దిగుమతి చేసుకున్న కొన్ని వస్తువుల వివరణలో ఉద్దేశపూర్వకంగా తప్పుగా ప్రకటించిన సాక్ష్యాలు దొరికాయి.

ఈ తప్పుడు ప్రకటనల ఫలితంగా అక్రమంగా వివో ఇండియా రూ. 2,217 కోట్ల విలువైన అనర్హమైన సుంకం మినహాయింపు ను పొందింది. విచారణ పూర్తయిన తర్వాత, కస్టమ్స్ చట్టం, 1962 నిబంధనల ప్రకారం వివో ఇండియా కు కస్టమ్స్ సుంకం మొత్తం రూ. 2,217 కోట్లు చెల్లించాలని షోకాజ్ నోటీసు జరిచేసారు.

వివో ఇండియా డిఫరెన్షియల్ డ్యూటీ బకాయి చెల్లించడానికి 60 కోట్ల రూపాయల మొత్తాన్ని స్వచ్ఛందంగా డిపాజిట్ చేసింది.

తాజాగా, డీఆర్ఐ నిర్వహించిన మరో విచారణ లో, ఒప్పో మొబైల్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కు కూడ 4,403.88 కోట్ల బకాయిల కు నోటీసులు జారీ చేసారు.

# 75వ స్వాతంత్ర దినోత్సవం వజ్రోత్సవాలకు ఘనంగా ఏర్పాట్లు.



సంగారెడ్డి, ఆగష్టు 05 (నేటి నిజం ప్రతినిధి)75వ స్వాతంత్ర దినోత్సవం వజ్రోత్సవాలు ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులు ఆదేశించారు

బుధవారం నాడు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సమావేశం మందిరంలోని జిల్లా అధికారులు మున్సిపల్ కమిషనర్లు అధికారులకు సమీక్ష సమావేశం నిర్వహించారు వజ్రోత్సవాలు 8వ తెది 21వరకు ఘనంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు

ఈ సమీక్ష సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్లు రాజశ్రీ షా వీర రెడ్డి

జిల్లా రెవెన్యూ అధికారి అధికారామని జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు

# పాపన్న గౌడ్ జయంతిపై ప్రభుత్వ నిర్ణయం హర్షనీయం

### -తొర్రూరులో సీఎం కేసీఆర్,మంత్రుల చిత్రపటాలకు పాలాభిషేకం

మహబూబాబాద్, ఆగష్టు 5: (నేటినిజం ప్రతినిధి): సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం అభినందనీయమని గోపా జిల్లా అధ్యక్షుడు,టిఆర్ఎస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి కుర్ర శ్రీనివాస్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం డివిజన్ కేంద్రంలోని విశ్రాంతి భవనం ముందు ఉన్న సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహం వద్ద రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్,రాష్ట్ర మంత్రులు ఎర్రబెల్లి దయాకర్ రావు, శ్రీనివాస్ గౌడ్ ల చిత్రపటాలకు గోప జిల్లా అధ్యక్షులు కుర్ర శ్రీనివాస్ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆగస్టు 18 న సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతిని అధికారికంగా వేడుకలు నిర్వహించడం గతంలో ఎన్నడూ జరగలేదని,ప్రస్తుతం టిఆర్ఎస్ ప్రభుత్వం పాపన్న గౌడ్ జయంతిని అధికారికంగా నిర్వహించేందుకు రూ.10 లక్షలు కేటాయిస్తూ జీవో జారీ చేయడం జరిగిందని,గౌడ సామాజిక వర్గాన్ని ఆర్థికంగా బలోపేతం చేయడం కోసం తాటి చెట్టు పన్ను రద్దు, హైదరాబాద్ నగర్ లో కల్లు దుకాణాలను తిరిగి తెరిపించడం, వైన్స్ షాపులో 15 శాతం రిజర్వేషన్లు కల్పించడంతోపాటు నీరా పాలసీ వరకు ఎన్నో అద్భుతమైన పథకాలను సీఎం కేసీఆర్ అమలు చేస్తున్నారని అన్నారు.కెసిఆర్ నిర్ణయాలతో గౌడ బిసి సామాజిక వర్గాల ప్రజలు జీవన స్థితిగతులు మెరుగుపడుతున్నాయని తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వానికి గౌడ కులస్తుల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకటాపురం సర్పంచ్ శీలం లింగన్న గౌడ్,కంటయపాలెం ఎంపీటీసీ పల్లె దేవమ్మ,టిఆర్ఎస్ నాయకులు మేరుగు ప్రకాష్ గౌడ్, మెరుగు రమేష్ గౌడ్, తొర్రూరు పట్టణ గౌడ సొసైటీ అధ్యక్షులు జలగం స్వామి గౌడ్,గోపా జిల్లా కార్యవర్గ సభ్యులు రావుల యాదగిరి గౌడ్,దేవన్న గౌడ్, బొమ్మెర వినోద్ గౌడ్,సతీష్ గౌడ్,కుమార్ గౌడ్, వెంకటస్వామి గౌడ్, యాకన్న గౌడ్, శంకర్ గౌడ్, వెంకన్న గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# దళిత బంధు దేశానికే ఆదర్శం

హైదరాబాద్, ఆగష్టు 5: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన దళిత బంధు పథకం దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ అన్నారు. గురువారం గాజులరామారం డివిజన్ పరిధి లాల్‌సాబ్‌గూడకు చెందిన బి.శ్రీనివాస్‌రాజు, బి.కుమార్‌లు చింతల్ డివిజన్ పరిధి శ్రీనివాస్‌నగర్ కాలనీలో దళిత బంధు పథకం ద్వారా ఏర్పాటు చేసిన తేజస్వినిఇంజినీరింగ్, ఫ్యాబ్రికేషన్, ఫ్లోర్ మిల్లును ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దళితులు ఆర్థికంగా అభివృద్ధి చేందేందుకు సీఎం కేసీఆర్ దళిత బంధు ప్రవేశపెట్టి వారి కుటుంబాలను ఆదుకుంటున్నారన్నారు. దళిత బంధు ద్వారా లబ్ధిపొందిన కుటుంబాలు ఆర్థిక స్వాలంబన దిశగా అడుగులు వేస్తాయన్నారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ టి.లక్ష్మారెడ్డి, మాజీ కౌన్సిలర్ కిషన్‌రావు, నాయకులు మక్సూద్ అలీ, బస్వరాజు, శేఖర్‌రావు, ప్రభాకర్‌గుప్త, వెంకటేశ్‌గౌడ్, ప్రకాశ్, సత్యనారాయణ, బుచ్చన్న, జేమ్స్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

శాంతి భద్రతలకు టీఆర్ఎస్ ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందని ఎమ్మెల్యే వివేకానంద్ అన్నారు. బాచుపల్లిలో రూ.5 కోట్ల సీఎస్ఆర్ నిధులతో నిర్మిస్తున్నట రాష్ట్రంలోనే అతిపెద్దదైన మోడల్ పోలీస్‌స్టేషన్‌ను గురువారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ రాష్ట్ర వ్యాప్తంగా పోలీస్‌స్టేషన్లను ఆధునీకరించడంతో పాటు ఉత్తమ పౌర సేవలు అందించేందుకు కృషి చేస్తున్నారని, టీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో వేలాది పోలీస్ ఉద్యోగాల నియామకాలు జరిగాయని, శాంతి భద్రతల పరిరక్షణే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తోందన్నారు. అధునాతన హంగులతో రూపుదిద్దుకుంటున్న ఈ పోలీస్‌స్టేషన్‌కు సంబంధించిన వివరాలను సీఐ నర్సింహారెడ్డి, ఎమ్మెల్యే వివేకానంద్‌కు వివరించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు కొలన్ వీరేందర్‌రెడ్డి,ఆగం రాజు, టీఆర్ఎస్ నాయకులు మారయ్య,వేణుయాదవ్,శ్రీకర్‌గుప్త ఉన్నారు.

# బీజేపీకి నాగ నందీశ్వర్‌రెడ్డి గుడ్ బై

హైదరాబాద్, ఆగష్టు 5: సీఎం కేసీఆర్ చేపడుతున్న అభివృద్ధికి ఆకర్షితులై బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో టీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని విద్యాశాఖ మంత్రి పి.సబితా ఇంద్రారెడ్డి అన్నారు. బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ కో సభ్యులు, వికారాబాద్ బీజేపీ కో ఇన్‌చార్జి పెద్దబావి నాగ నందీశ్వర్‌రెడ్డి, పెద్దబావి సమరసింహారెడ్డి, హరికృష్ణారెడ్డి, శ్రీకర్ భరద్వాజ్, శైలేందర్ రెడ్డి, శ్రీశైలం, శ్రీకర్, శరత్, సిద్ధార్థ తదితరులు మంత్రి సమక్షంలో టీఆర్ఎస్ పార్టీలో చేరారు. మంత్రి వారికి టీఆర్ఎస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. మహేశ్వరం నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమం రెండు కండ్లుగా భావించి పనిచేస్తున్నామని తెలిపారు.

బీజేపీ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబించడం ద్వారానే చాలా మంది ఆ పార్టీని వీడి టీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని పేర్కొన్నారు. బీజేపీ ప్రభుత్వం కులం, మతం పేరు మీద రాజకీయాలు చేస్తున్నదని మంత్రి ఆరోపించారు. బీజేపీ మాటలకు.. చేతలకు పొంతనే లేదన్నారు. టీఆర్ఎస్ పార్టీ అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నదని తెలిపారు. నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారానికి టీఆర్ఎస్ ప్రభుత్వం పనిచేస్తున్నదని తెలిపారు. బడంగ్‌పేట, వెంకటాపూర్, నాదర్‌గుల్‌కు చెందిన బీజేపీ నాయకులు మంత్రి సమక్షంలో టీఆర్ఎస్ పార్టీలో చేరారు.

మహేశ్వరం నియోజకవర్గం బీజేపీలో ఎవరికి వారే.. యమునా తీరే.. అన్నట్లుగా ఉన్నదని పెద్దబావి నాగ నందీశ్వర్‌రెడ్డి అన్నారు. బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా, వికారాబాద్ జిల్లా కో ఇన్‌చార్జిగా పనిచేశానని తెలిపారు. బీజేపీలో కింథ స్థాయి కార్యకర్తలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని, మహేశ్వరం నియోజకవర్గం బీజేపీ నాయకుల గ్రూపు రాజకీయాలతో విసుగు చెంది రాజీనామా చేసినట్లు తెలిపారు. తనతో పాటు ఇంకా చాలా మంది బీజేపీ పార్టీని వీడుతున్నారని చెప్పారు. మంత్రి సబితా ఇంద్రారెడ్డి నాయకత్వంలో పనిచేయాలని నిర్ణయించుకున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ సీనియర్ నాయకుడు పటోళ్ల కార్తీక్ రెడ్డి, బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రామిడి రాంరెడ్డి, కార్పొరేటర్ సూర్యగంటి అర్జున్, కో ఆప్షన్ సభ్యుడు మర్రి జగన్ మోహన్ రెడ్డి, టీఆర్ఎస్ నాయకులు పెద్ద బావి ఆనంద్ రెడ్డి, లిక్కి కృష్ణారెడ్డి, పుట్టగల్ల సంతోష్ కుమార్, సిల్వేరు సాంబ శివ తదితరులు ఉన్నారు.

# రెపో రేటు 50 బేసిస్ పాయింట్లు పెంచిన ఆర్బీఐ

ముంబై, ఆగష్టు 5: రెపో రేటును 50 బేసిస్ పాయింట్లు పెంచేసింది ఆర్బీఐ. ద్రవ్య పరపతి విధాన నిర్ణయాలను ఇవాళ ఆర్బీఐ గవర్నర్ శక్తికాంత్ దాస్ వెల్లడించారు. బ్యాంకులకు ఆర్బీఐ ఇచ్చే వడ్డీలను రెపో రేటుగా పిలుస్తారు. రెపో రేటు పెంచడం అంటే, ఇక కమర్షియల్ బ్యాంకులు, లేదా వ్యక్తులకు రుణాలు తీసుకోవడం భారంగా మారుతుంది. 50 బేసిస్ పాయింట్లు పెంచడంతో.. రెపో రేటు 5.4 శాతానికి చేరినట్లు శక్తికాంత్‌దాస్ వెల్లడించారు. రెపో రేటును పెంచడం వరుసగా ఇది మూడవసారి. అయితే ద్రవ్యోల్బణాన్ని అదుపు చేసేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.

# ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారు: రాహుల్ గాంధీ

న్యూఢిల్లీ ఆగష్టు 5: రాహుల్ గాంధీ ఇవాళ మీడియాతో మాట్లాడారు. పార్టీ ప్రధాన కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. ప్రజాస్వామ్య ఖూనీని తిలకిస్తున్నట్లు ఆయన ఆరోపించారు. శతాబ్ధం క్రితమే ఇటుక ఇటుక పేర్చి నిర్మించిన ఇండియాను మన కండ్ల ముందే నాశనం చేస్తున్నారని ఆయన అన్నారు. నియంతృత్వ పోకడకు వ్యతిరేకంగా పోరాటం చేసినవాళ్లను దారుణంగా అటాక్ చేస్తున్నారని, జైలులో వేస్తున్నారని రాహుల్ విమర్శించారు. తాము ప్రజల కోసం పోరాటం చేస్తున్నట్లు తెలిపారు. నిత్యావసర ధరలు పెరుగుతున్నాయని, నిరుద్యోగం పెరిగిందని, సమాజంలో హింస కూడా అధికమైనట్లు రాహుల్ అన్నారు. కానీ వీటి గురించి మాట్లాడకుండా ప్రభుత్వం విపక్షాలను అణిచివేస్తోందన్నారు. కేవలం నలుగురు లేదా అయిదుగురి ప్రయోజనాల కోసం ప్రభుత్వం నడుస్తోందని, ఇద్దరు ముగ్గురు చేసిన వ్యాపారానికి ప్రభుత్వం అండగా ఉంటుందోని ఆరోపించారు. సీడబ్ల్యూసీ సభ్యులు, సీనియర్ నేతలు ఇవాళ ప్రధాని ఇంటిని చుట్టుముట్టనున్నారు. ఇక లోక్‌సభ, రాజ్యసభ ఎంపీలు చలో రాష్ట్రపతి భవన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.

దేశంలో ప్రతి ప్రభుత్వ సంస్థ ఆర్ఎస్ఎస్ ఆధీనంలోకి వెళ్లిపోయినట్లు ఆరోపించారు. తమ ప్రభుత్వ సమయంలో మౌళికసదుపాయాలు తటస్థంగా ఉండేవని, కానీ ఇప్పుడు ఒకే పార్టీ తరపున ప్రభుత్వ సంస్థలు ఉన్నట్లు తెలిపారు. స్టార్టప్ ఇండియాతో చాలా మంది రోడ్డున పడ్డారన్నారు.

# తిరుచానూరులో శాస్త్రోక్తంగా వరలక్ష్మి వ్రతం

తిరుపతి, ఆగష్టు 5: తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయ ఆస్థాన మండపంలో వరలక్ష్మి వ్రతం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా అమ్మవారిని సుప్రభాతంతో మేల్కొలిపి సహస్రనామార్చన, నిత్యార్చన, మూలవర్లకు, ఉత్సవర్లకు అభిషేకం నిర్వహించారు. అమ్మవారు బంగారుచీరతో విశేష అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారిని 9 గ్రంథులతో(నూలుపోగు) అలంకరించారు. ఒక్కో గ్రంథిని ఒక్కో దేవతకు గుర్తుగా ఆరాధించారు.

భవిష్యోత్తర పురాణంలో వ్యాస భగవానుడు వరలక్ష్మి వ్రతం పూజావిధానాన్ని, మహత్యాన్ని తెలియజేశారని పాంచరాత్ర ఆగమ సలహాదారు శ్రీనివాసాచార్యులు తెలిపారు. అనంతరం 12 రకాల వివిధ నైవేద్యాలను అమ్మవారికి నివేదించారు. ఈ సందర్భంగా టీటీడీ జేఈవో వీరబ్రహ్మం మీడియాతో మాట్లాడుతూ కోవిడ్ తర్వాత తొలిసారి శ్రీ వరలక్ష్మి వ్రతాన్ని తిరుచానూరులో శాస్త్రోక్తంగా నిర్వహించామన్నారు. వ్రతంలో పాల్గొనేందుకు 550 టికెట్లు మంజూరు చేశామని, మరో వెయ్యికి పైగా టికెట్లను భక్తులు ఆన్ లైన్ లో బుక్ చేసుకుని వర్చువల్ విధానంలో పాల్గొన్నారని తెలిపారు. భక్తులందరూ వ్రతాన్ని వీక్షించేందుకు వీలుగా ఆస్థాన మండపంలో రెండు, పుష్కరిణి వద్ద ఒకటి, గంగుంద్ర మండపం వద్ద ఒకటి కలిపి నాలుగు ఎల్ఈడీ స్క్రీన్లు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో శాసనసభ్యులు, టీటీడీ బోర్డు సభ్యులు డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, టీటీడీ బోర్డు సభ్యులు పాల్గొన్నారు.

# మరో రైతు స్నేహపూర్వక చర్యగా, 2022-23 చక్కెర సీజన్‌కు చెరకు రైతులకు చక్కెర మిల్లులు చెల్లించే చెరకు సరసమైన, ప్రోత్సాహక ధరకు ప్రభుత్వం ఆమోదం

న్యూఢిల్లీ ఆగష్టు 5: చెరకు రైతుల (గన్నా కిసాన్) ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని, గౌరవ ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ అధ్యక్షతన సమావేశమైన ఆర్థిక వ్యవహారాల క్యాబినెట్ కమిటీ చక్కెర సీజన్ 2022-23 (అక్టోబర్ - సెప్టెంబర్) కు చెరకు హేతుబద్ధ, ప్రోత్సాహక ధర (ఎఫ్ ఆర్ పి) ను 10.25% ప్రాథమిక రికవరీ రేటుకు క్వింటాల్ కు రూ. 305 గా ఆమోదించింది, ఇది ప్రతి 0.05% కంటే ఎక్కువ రికవరీ రేటుకు రూ. 3.05/క్వింటాల్ కు ప్రీమియంను అందిస్తుంది. రికవరీలో ప్రతి 0.1% తగ్గుదలకు ఎఫ్ ఆర్ పి లో రూ. 3.05/ క్వింటాల్ తగ్గింపు ఉంటుంది.

అయితే, చెరకు రైతుల ప్రయోజనాలను పరిరక్షించాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం రికవరీ 9.5% కంటే తక్కువగా ఉన్న చక్కెర మిల్లుల విషయంలో ఎలాంటి మినహాయింపు ఉండరాదని కూడా నిర్ణయించింది. అటువంటి రైతులకు 2021-22 ప్రస్తుత చక్కెర సీజన్లో క్వింటాల్ కు రూ.275.50 చొప్పున, 2022-23లో చెరకుకు క్వింటాల్ కు రూ.282.125 చొప్పున లభిస్తుంది.

2022-23 చక్కెర సీజన్ కు చెరకు ఉత్పత్తి ఏ2 + ఎఫ్ ఎల్ ఖర్చు (అంటే వాస్తవంగా చెల్లించిన అవుట్ కాస్ట్ ప్లస్ ఫ్యామిలీ లేబర్ ఇంప్యూటెడ్ వాల్యూ) రూ. 162/ క్వింటాల్ 10.25% రికవరీ రేటుతో రూ. 305/ క్వింటాల్ ఈ ఎఫ్ ఆర్ పి, ఉత్పత్తి ఖర్చు కంటే 88.3% ఎక్కువగా ఉంది, తద్వారా రైతులకు వారి ఖర్చు కంటే 50% కంటే ఎక్కువ రాబడిని ఇస్తుందనే వాగ్దానాన్ని ధృవీకరిస్తుంది. చక్కెర సీజన్ 2021-22 కంటే 2022-23 చక్కెర సీజన్ కోసం ఎఫ్ఆర్పి 2.6% ఎక్కువ.

కేంద్ర ప్రభుత్వ క్రియాశీల విధానాల

కారణంగా, చెరకు సాగు, చక్కెర పరిశ్రమ గత 8 సంవత్సరాలలో ఎంతో పురోగమించి ఇప్పుడు స్వీయ సుస్థిరత స్థాయికి చేరుకుంది. చక్కెర పరిశ్రమ, రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్ర ప్రభుత్వ వివిధ విభాగాలు, అదేవిధంగా రైతులతో సకాలంలో ప్రభుత్వ జోక్యం ,సహకార సమిష్టి ఫలితం ఇది. ఇటీవలి సంవత్సరాల్లో షుగర్ సెక్టార్ కోసం ప్రభుత్వం తీసుకున్న ప్రధాన చర్యలు దిగువ పేర్కొన్న విధంగా ఉన్నాయి:

-చెరకు రైతులకు ఖచ్చిత హామీ ధరను ధృవీకరించడం కోసం చెరకు ఎఫ్ ఆర్ పీ ని నిర్ధారిస్తారు .

-గత 8 సంవత్సరాలలో ప్రభుత్వం ఎఫ్ ఆర్ పిని 34% కంటే ఎక్కువ పెంచింది.

-చక్కెర ఎక్స్ మిల్ ధరలు పడిపోకుండా ,చెరకు బకాయిలు పేరుకుపోకుండా నిరోధించడం కోసం ప్రభుత్వం చక్కెర కనీస అమ్మకపు ధర (ఎం ఎస్ పి) అనే భావనను కూడా ప్రవేశపెట్టింది. (ఎం ఎస్ పి ప్రాథమికంగా 07-06-2018 నుంచి రూ. 29/ కే జి గా నిర్ణయించబడింది; 14-02-2019 నుంచి రూ. 31/ కే జి కు సవరించబడింది).

-చక్కెర ఎగుమతిని సులభతరం చేయడానికి, బఫర్ స్టాక్స్ నిర్వహించడానికి, ఇథనాల్ ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంపొందించడానికి, రైతుల బకాయిలను క్లియరెన్స్ చేయడానికి చక్కెర మిల్లులకు ? 18,000 కోట్లకు పైగా ఆర్థిక సహాయం అందించారు.

-ఇథనాల్ ఉత్పత్తి కోసం చక్కెరను మళ్లించడం చక్కెర మిల్లుల ఆర్థిక పరిస్థితులను మెరుగుపరచడానికి దారి తీసింది. తత్ఫలితంగా, వారు చెరకు బకాయిలను ముందుగానే చెల్లించ గలరు.

-ఎగుమతులు ,చక్కెరను ఇథనాల్ కు మళ్లించడం వల్ల, చక్కెర రంగం స్వీయ-సుస్థిరమైనదిగా మారింది ఎగుమతి, బఫర్ కు బడ్జెటరీ మద్దతు మిల్లుల లిక్విడిటీని మెరుగుపరచడానికి అవసరం లేదు.

ఇంకా, గత కొన్ని చక్కెర సీజన్లలో చక్కెర రంగం కోసం తీసుకున్న వివిధ ఇతర చర్యల కారణంగా, అధిక దిగుబడినిచ్చే చెరకు రకాలను ప్రవేశపెట్టడం, డ్రిప్ ఇరిగేషన్ వ్యవస్థను అవలంబించడం, చక్కెర ప్లాంట్ ఇతర పరిశోధన -అభివృద్ధి కార్యకలాపాలను ఆధునీకరించడం, చెరకు సాగు విస్తీర్ణం, చెరకు ఉత్పత్తి, చెరకు క్రష్, చక్కెర ఉత్పత్తి దాని రికవరీ శాతం ,రైతులకు చెల్లింపు గణనీయంగా పెరిగింది.

రైతుల ఆదాయాన్ని పెంచడానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది:

ఈ నిర్ణయం ద్వారా 5 కోట్ల మంది చెరకు రైతులు (గన్నా కిసాన్) , వారి మీద ఆధారపడిన వారికి, అలాగే చక్కెర మిల్లులు, సంబంధిత అనుబంధ కార్యకలాపాల్లో పనిచేస్తున్న 5 లక్షల మంది కార్మికులకు ప్రయోజనం చేకూరుతుంది. 9 సంవత్సరాల క్రితం, 2013-14 చక్కెర సీజన్ లో ఎఫ్ ఆర్ పి కేవలం రూ. 210/ క్వింటాల్ మాత్రమే. అలాగే చక్కెర మిల్లుల ద్వారా కేవలం 2397 ఎల్ ఎం టి చెరకును మాత్రమే కొనుగోలు చేసింది. చెరకును చక్కెర మిల్లులకు విక్రయించడం ద్వారా రైతులకు కేవలం రూ.51,000 కోట్లు మాత్రమే అందుతున్నాయి. అయితే, గత 8 సంవత్సరాల లో ప్రభుత్వం ఎఫ్ ఆర్ పి ని 34% కంటే ఎక్కువగా పెంచింది. ప్రస్తుత చక్కెర సీజన్ 2021-22లో రూ.1,15,196 కోట్ల విలువైన 3,530 లక్షల టన్నుల చెరకును చక్కెర మిల్లులు కొనుగోలు చేశాయి.

2022-23 చక్కెర సీజన్ లో చెరకు సాగు విస్తీర్ణం పెరగడం , చెరకు ఆ మచనా ఉత్పత్తి బట్టి 3,600 లక్షల టన్నులకు పైగా చెరకును చక్కెర మిల్లులు కొనుగోలు చేసే అవకాశం ఉంది, దీని కోసం చెరకు రైతులకు మొత్తం రెమిటెన్స్ రూ. 1,20,000 కోట్లకు పైగా ఉంటుందని అంచనా. ప్రభుత్వం తన రైతు అనుకూల చర్యల ద్వారా చెరకు రైతులు సకాలంలో వారి బాకీలను పొందేలా చూస్తుంది.

గత చక్కెర సీజన్ 2020-21లో సుమారు రూ.92,938 కోట్ల చెరకు బకాయిలు చెల్లించాల్సి ఉండగా, అందులో రూ.92,710 కోట్లు చెల్లించగా, కేవలం రూ.228 కోట్ల బకాయిలు మాత్రమే పెండింగ్ లో ఉన్నాయి.

ప్రస్తుత చక్కెర సీజన్ 2021-22లో రూ.1,15,196 కోట్ల చెరకు బకాయిల్లో రూ.1,05,322 కోట్లు రైతులకు చెల్లించారు. అందువలన, 91.42% చెరకు బకాయిలు క్లియర్ చేయబడ్డాయి, ఇది మునుపటి సీజన్ల కంటే ఎక్కువ.

ప్రస్తుత చక్కెర సీజన్ లో చక్కెర ఉత్పత్తిలో భారతదేశం బ్రెజిల్ ను అధిగమించింది. గత 8 సంవత్సరాలలో చక్కెర ఉత్పత్తిలో పెరుగుదలతో, భారతదేశం దేశీయ వినియోగానికి తన అవసరాలను తీర్చడమే కాకుండా, చక్కెరను కూడా స్థిరంగా ఎగుమతి చేస్తోంది, ఇది మన ద్రవ్యలోటును తగ్గించడంలో సహాయపడింది. గత 4 చక్కెర సీజన్లలో 2017-18, 2018-19, 2019-20 ఉ 2020-21, సుమారు 6 లక్షల మెట్రిక్ టన్నులు (ఎల్ ఎం టి), 38 ఎల్ ఎం టి , 59.60 ఎల్ ఎం టి , 70 ఎల్ ఎం టి చక్కెర ఎగుమతి జరిగింది. ప్రస్తుత చక్కెర సీజన్ 2021-22 లో 01.08.2022 వరకు సుమారు 100 ఎల్ ఎం టి చక్కెర ను ఎగుమతి చేశారు. ఇంకా ఎగుమతులు 112 ఎల్ ఎం టి లను చేరే అవకాశం ఉంది

ఇంధన రంగానికి దోహదపడుతున్న చెరకు రైతులు ,చక్కెర పరిశ్రమ

భారతదేశ 85% ముడి చమురు అవసరాలను దిగుమతుల ద్వారా తీరుస్తారు. అయితే ,ముడిచమురుపై దిగుమతి బిల్లును తగ్గించడానికి, కాలుష్యాన్ని తగ్గించడానికి, భారతదేశాన్ని పెట్రోలియం రంగంలో ఆత్మనిర్భర్ గా మార్చడానికి, ఇథనాల్ బ్లెండెడ్ విత్ పెట్రోల్ కార్యక్రమం కింద ఉత్పత్తిని పెంచడానికి ,పెట్రోల్ తో ఇథనాల్ ను కలపడానికి ప్రభుత్వం చురుకుగా ముందుకు సాగుతోంది. అదనపు చెరకును పెట్రోల్ తో కలిపిన ఇథనాల్ కు మళ్లించడానికి ప్రభుత్వం చక్కెర మిల్లులను ప్రోత్సహిస్తోంది, ఇది ఆకుపచ్చ ఇంధనంగా పనిచేయడమే కాకుండా ముడి చమురు దిగుమతి కారణంగా విదేశీ మారక ద్రవ్యాన్ని కూడా ఆదా చేస్తుంది. 2018-19, 2019-20 ,2020-21 చక్కెర సీజన్లలో, సుమారు 3.37 ఎల్ ఎం టి, , 9.26 ఎల్ ఎం టి, 22 ఎల్ ఎం టి చక్కెర ను ఇథనాల్ కు మళ్లించారు. ప్రస్తుత చక్కెర సీజన్ 2021-22లో, సుమారు 35 ఎల్ ఎం టి చక్కెరను మళ్లించవచ్చని అంచనా. 2025-26 నాటికి 60 ఎల్ ఎం టి కంటే ఎక్కువ చక్కెరను ఇథనాల్ కు మళ్లించాలని లక్ష్యంగా పెట్టుకుంది, ఇది అదనపు చెరకు సమస్యను పరిష్కరిస్తుంది. రైతులకు సకాలంలో చెల్లింపు జరుగుతుంది.

2022 నాటికి పెట్రోల్ తో ఫ్యూయల్ గ్రేడ్ ఇథనాల్ ను 10% ,2025 నాటికి 20% బ్లెండింగ్ చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.

2014 సంవత్సరం వరకు, మొలాసిస్ ఆధారిత డిస్టిలరీల ఇథనాల్ స్వేదనం సామర్థ్యం 215 కోట్ల లీటర్లు మాత్రమే. అయితే, గత 8 సంవత్సరాల లో ప్రభుత్వం చేసిన విధాన మార్పుల కారణంగా మొలాసిస్ ఆధారిత డిస్టిలరీల సామర్థ్యం 595 కోట్ల

లీటర్లకు పెరిగింది. 2014 లో 208 కోట్ల లీటర్లు ఉన్న గ్రెయిన్ ఆధారిత డిస్టిలరీల సామర్థ్యం ఇప్పుడు 296 కోట్ల లీటర్లకు పెరిగింది. 2014లో 421 కోట్ల లీటర్లుగా ఉన్న ఇథనాల్ ఉత్పత్తి సామర్థ్యం గత 8 ఏళ్లలో రెట్టింపు కాగా, 2022 జూలైలో 893 కోట్ల లీటర్లకు చేరింది. ఇథనాల్ ఉత్పత్తి సామర్థ్యాలను పెంపొందించడానికి బ్యాంకుల నుండి పొందిన రుణాల కోసం చక్కెర మిల్లులు / డిస్టిలరీలకు వడ్డీ రాయితీని కూడా ప్రభుత్వం విస్తరిస్తోంది. ఇథనాల్ రంగంలో సుమారు 41,000 కోట్ల పెట్టుబడులు పెడుతున్నారు. ఇది గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలను సృష్టిస్తుంది.

ఇథనాల్ సరఫరా సంవత్సరం (ఇఎస్ వై) 2013-14 లో, ఒఎమ్ సిలకు ఇథనాల్ సరఫరా కేవలం 38 కోట్ల లీటర్లు మాత్రమే, బ్లెండింగ్ లెవల్స్ కేవలం 1.53% మాత్రమే. ఫ్యూయల్ గ్రేడ్ ఇథనాల్ ఉత్పత్తి , ఓ ఎం సి లకు దాని సరఫరా 2013-14తో పోలిస్తే 8 రెట్లు పెరిగింది. ఇథనాల్ సరఫరా సంవత్సరం 2020-21 (డిసెంబర్ - నవంబర్) లో, సుమారు 302.30 కోట్ల లీటర్ల ఇథనాల్ ఓఎంసిలకు సరఫరా చేయబడింది, తద్వారా 8.1% బ్లెండింగ్ స్థాయిలను సాధించింది. ప్రస్తుత ఇ ఎస్ వై 2021-22లో, మనం 10.17% బ్లెండింగ్ స్థాయిలను సాధించగలిగాము. ప్రస్తుత ఇ ఎస్ వై 2021-22లో పెట్రోల్ తో కలపడానికి చక్కెర మిల్లులు/ డిస్టిలరీల ద్వారా 400 కోట్ల లీటర్ల ఇథనాల్ సరఫరా అయ్యే అవకాశం ఉంది, ఇది 2013-14 లో సరఫరాతో పోలిస్తే 10 రెట్లు ఉంటుంది.

స్వీయ-సుస్థిరంగా చక్కెర పరిశ్రమ

ఇంతకు ముందు, చక్కెర మిల్లులు ఆదాయాలను సృష్టించడానికి చక్కెర అమ్మకాలపై ప్రధానంగా ఆధారపడేవి. ఏ సీజన్ లోనైనా మిగులు ఉత్పత్తి వాటి లిక్విడిటీని ప్రతికూలంగా ప్రభావితం చేస్తుంది, ఇది రైతుల చెరకు ధరల బకాయిలు పేరుకుపోవడానికి దారితీస్తుంది.

లిక్విడిటీని మెరుగుపరచడానికి ప్రభుత్వ జోక్యాలు నియతానుసారంగా చేయబడ్డాయి. ఏదేమైనా, మిగులు చక్కెరను ఎగుమతి చేయడానికి ,చక్కెరను ఇథనాల్ కు మళ్లించడానికి ప్రోత్సాహంతో సహా కేంద్ర ప్రభుత్వ క్రియాశీల విధానాల కారణంగా గత కొన్ని సంవత్సరాలుగా, చక్కెర పరిశ్రమ ఇప్పుడు స్వీయ-సుస్థిరంగా మారింది.

2013-14 నుంచి చక్కెర మిల్లుల ద్వారా ఇథనాల్ ను ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలకు (ఓఎంసీ) విక్రయించడం ద్వారా సుమారు రూ.49,000 కోట్ల ఆదాయం సమకూరింది. ప్రస్తుత చక్కెర సీజన్ 2021-22లో ఇథనాల్ ను ఓఎంసీలకు విక్రయించడం ద్వారా చక్కెర మిల్లుల ద్వారా సుమారు రూ.20,000 కోట్ల ఆదాయం సమకూరుతోంది. ఇది చక్కెర మిల్లుల లిక్విడిటీని మెరుగుపరిచింది, ఇది రైతుల చెరకు బకాయిలను క్లియర్ చేయడానికి వారికి వీలు కల్పించింది. చక్కెర, దాని ఉప ఉత్పత్తుల అమ్మకం, ఓ ఎం సి లకు ఇథనాల్ సరఫరా, బగాస్సె ఆధారిత కోజెనరేషన్ ప్లాంట్ ల నుంచి విద్యుత్ ఉత్పత్తి, ప్రెస్ మడ్ నుంచి ఉత్పత్తి చేయబడ్డ పొటాష్ అమ్మకం ద్వారా వచ్చే ఆదాయం, చక్కెర మిల్లుల టాప్ లైన్ ,బాటమ్ లైన్ ఎదుగుదలను మెరుగుపరిచింది.

కేంద్ర ప్రభుత్వం తీసుకున్న చర్యలు, ఎఫ్ ఆర్ పి పెంపుదల రైతులను చెరకు పండించ డానికి ప్రోత్సహించాయి. దేశీయంగా చక్కెర ఉత్పత్తి కోసం చక్కెర కర్మాగారాలనుకొనసాగించడానికి వీలు కల్పించాయి. చక్కెర రంగానికి సంబంధించి ప్రభుత్వం తీసుకున్న క్రియాశీలక మైన విధానాల కారణంగా భారత దేశం కూడా ఇప్పుడు ఇంధన రంగంలో ఆత్మనిర్భర్ గా మారుతోంది.

# మన ఆరోగ్యం మన చేతుల్లోనే.. మంత్రి పువ్వాడ

**- సీజనల్ వ్యాధుల నివారణకు ప్రతి ఒక్కరు బాధ్యత వహించాలి**

**- తమ ఇంటి పరిసరాలను శుభ్రం చేసుకోవాలి**

**- ఫ్రైడే డ్రై డే లో పాల్గొని పలు ఇళ్ళల్లోకి వెళ్ళి అవగాహన కల్పించిన మంత్రి పువ్వాడ**



ఖమ్మం, ఆగష్టు 5 (నేటినిజం ప్రతినిధి): సీజనల్ వ్యాధులు డెంగీ, మలేరియా, అతిసారం వంటి వ్యాధులు వ్యాపించకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పిలుపునిచ్చారు.

ఫ్రైడే- డ్రైడే కార్యక్రమంలో భాగంగా ఖమ్మం కార్పొరేషన్ 20వ డివిజన్ కృష్ణ నగర్ నందు మంత్రి పువ్వాడ పరిశీలించి పలు ఇళ్ళలోకి వెళ్ళి అవగాహన కల్పించారు.

ఆయా గృహాల్లోని కుండీలు, గాబులు, డ్రమ్ములు, నీటి తొట్టి, మెడ మీద ఉన్న కూరగాయల పాదులను పరిశీలించి, ప్లాస్టిక్ సామగ్రిని తనిఖీ చేసి వారికి అవగాహన కల్పించారు.

ఆయా గృహ యజమానులతో కలిసి పలు కుండీలలో నీరు తొలగించి శుభ్రం చేశారు. ఇళ్ళ మధ్య గల ఖాళీ స్థలాల్లో మురుగు నీరు, వర్షం నీరు చేరడంతో ఆయా స్థల యజమానులకు సమాచారం ఇచ్చి ఆయా స్థలం బాగు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ అధికారులకు సూచనలు చేశారు.

అనంతరం మురుగు కాల్వలు, ఖాళీ స్థలాల్లో నీరు నిల్వ ఉన్న ప్రాంతాలలో ఆయిల్ బాల్స్ వదిలారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..

ఈ కాలంలో విష జ్వరాలు వేగంగా వ్యాప్తి చెందుతుందని, ముఖ్యంగా ముందు దోమల బెడద లేకుండా చూసుకోవాలని ప్రజలను కోరారు.

ఇళ్ళలోనుండి ఉత్పన్నమయ్యే చెత్తతోనే దోమలు వస్తాయని, చాలా రోజులుగా నీరు నిల్వ ఉండడం వల్ల దోమలను మనమే పెంచి పోషించి విష జ్వరాలకు కారణంగా మరుతామని వివరించారు.

ఇళ్లల్లో ఎవరికైనా జ్వరం వస్తే తేలికగా తీసుకోవొద్దు అని వెంటనే వైద్యులను సంప్రదించాలి కోరారు.

డెంగీ, మలేరియా లక్షణాలు ఉంటే వారికి పరీక్షలు చేయించి, సమీపంలోని ఆసుపత్రిలో అవసరమైన చికిత్సలు చేయించాలని సూచించారు.

విష జ్వరాలు ఆగస్ట్ నెలలో అత్యంత వేగంగా ప్రబలే ప్రమాదం ఉందని, వైద్య సిబ్బంది, జిల్లా యంత్రాంగం, మండల స్థాయి, గ్రామ స్థాయిలలో ప్రజలకు అవగాహన కల్పించాలని మంత్రి పువ్వాడ అధికారులను ఆదేశించారు.

ప్రతి శుక్రవారం ఫ్రైడే ను డ్రై డే గా పాటించాలని, దోమలు పుట్టకుండా, కుట్టకుండా చూసుకోవాలని, విష జ్వరాలు ప్రబలకుండా చర్యలు చేపట్టాలన్నారు.

గ్రామాల్లో మురుగునీటి కాలువల్లో పూడిక ఉంటే తక్షణమే తొలగించాలని, తాగునీటి ట్యాంకుల పైప్ లైన్లు లీకేజీలు ఉంటే తక్షణమే పూడ్చాలన్నారు.

ముఖ్యంగా నగరాల్లో, పట్టణాల్లోని హోటల్స్, ఫంక్షన్ హాల్స్, హాస్పిటల్స్, సినిమా హాల్స్, కిరాణా, కాఫీ షాప్స్, ఇతర దుకాణాల పరిసరాలు పరిశుభ్రంగా ఉండేవిధంగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.

ఏ విధమైన దుకాణాలు, యజమన్యలు పరిశుభ్రత చర్యలు పాటించకపోతే యజమానులకు జరిమానా విధించాలని ఆయన కోరారు.

సీజనల్ వ్యాధులు రాకుండా అంగన్వాడి, ఆశ, ఆరోగ్య కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

కరోనా వ్యాక్సిన్ రెండు డోసులు పూర్తిచేసినవారికి, ఆరు నెలలు దాటినట్లు అయితే, అర్హత గల వారందరూ బూస్టర్ డోస్ తీసుకొని కరోనా రాకుండా చూసుకోవాలని ఆయన పేర్కొన్నారు.

జిల్లా కలెక్టర్ వీపీ గౌతమ్, మేయర్ పునుకొల్లు నీరజ, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహార, సుడా చైర్మన్ విజయ్, కార్పొరేటర్ కమర్తపు మురళి, ప్రశాంతి లక్ష్మి, అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ మల్లేశ్వరి, డి ఎం డ హెచ్వో మాలతీ, డిఎంవో సంధ్య, తదితరులు ఉన్నారు.

# ధరల పెంపుపై భగ్గుమన్న కాంగ్రెస్.. ఛలో కలెక్టరేట్ ముట్టడిలో ఉద్రిక్తత..




వరంగల్, ఆగష్టు 5: పెట్రోల్, బస్ ఛార్జీలు, నిత్యావసర సరుకుల ధరల పెంపును నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు అయిత ప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ శ్రేణులు కదం తొక్కాయి. కాంగ్రెస్ పార్టీ జిల్లా కలెక్టరేట్ ముట్టడి తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. ఈ సందర్భంగా ఏఐసీసీ సెక్రటరీ, మంథని ఎమ్మెల్యే దుద్దిల్ల శ్రీధర్ బాబు, భూపాలపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ.. ప్రధాని మోదీ పాలనలో దేశ ప్రజలకు ఒరిగిందేమీ లేదని విమర్శించారు. డీజిల్, మోదీ ప్రభుత్వం అడ్డగోలుగా ధరలు పెంచడంతో సామాన్య ప్రజానీకం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. పాలు, పెరుగు, నూనెలు, పప్పు, ఉప్పుతో పాటు గ్యాస్, డిజీల్ , పెట్రోల్ తో పాటు ఇతర నిత్యావసర సరుకులపై విధిస్తున్న 18 శాతం జీఎస్టీ విధించి, పేద ప్రజల పొట్ట కొడుతున్న కొడుతున్నారని విమర్శించారు. తక్షణమే పెట్రోల్, డీజిల్, నిత్యావసర సరుకులు ధరలను నియంత్రించాలని, లేని పక్షంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు తీవ్రతరం చేస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు.

నాయకులు, పోలీసులకు మధ్య తోపులాట

నిత్యవసర సరుకుల ధరల పెంపును నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన చలో కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమం ఉద్రిక్తతకు దారితీసింది. కలెక్టరేట్ ప్రధాన ద్వారం వద్ద నిరసన ప్రదర్శన చేపట్టి, కాంగ్రెస్ నాయకులు లోపలికి దూసుకెళ్లే ప్రయత్నం వారిని పోలీసులు అడ్డుకున్నారు. ఈ క్రమంలో పోలీసులకు, లీడర్లకు మధ్య తోపులాట, వాగ్వాదం జరిగింది.ఎమ్మెల్యే శ్రీధర్ బాబు, గండ్ర సత్యనారాయణ రావు లను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలిస్తుండగా వారి వాహనాలకు అడ్డుతగిలి, ప్రభుత్వ వ్యతిరేక నినాదాలు చేశారు. పోలీసులు కార్యకర్తలను అడ్డుకునే ప్రయత్నం చేయగా పలువురు కాంగ్రెస్ నాయకులకు స్వల్ప గాయాలయ్యాయి. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, వివిధ మండల పార్టీ ప్రెసిడెంట్లు,జిల్లా కార్యవర్గ సభ్యులు, ప్రజాప్రతినిధులు, అనుబంధ సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇకపై రేవంత్ రెడ్డి ముఖం చూడను: ఎంపీ కోమటిరెడ్డి

హైదరాబాద్, ఆగష్టు 5: పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ముఖం చూసేది లేదని ఆ పార్టీ ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. తెలంగాణ ఇంటిపార్టీ అధ్యక్షుడు చెరుకు సుధాకర్‌ను కాంగ్రెస్‌లో చేర్చుకోవడంపై ఆయన ఫైరయ్యారు. తనను ఓడించాలని ప్రయత్నించిన వ్యక్తిని పార్టీలో ఎలా చేర్చుకుంటారని ప్రశ్నించారు. చెరుకును చేర్చుకునే విషయంలో రేవంత్ రెడ్డి పెద్ద తప్పు చేశారని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఇకపై ఆయన ముఖం చేసేది లేదని స్పష్టం చేశారు. పార్లమెంటు సమావేశాల తర్వాతే మునుగోడుకు వెళ్తానని చెప్పారు. తెలంగాణ ఇంటిపార్టీ అధ్యక్షుడు చెరుకు సుధాకర్ నేడు కాంగ్రెస్‌పార్టీలో చేరారు. ఈ నేపథ్యంలో ఎంపి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి పైవిధంగా స్పందించారు.

కాగా, ఎంపీ కోమటిరెడ్డి తమ్ముడు మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. తాను ఎందుకు రాజీనామా చేయాల్సి వచ్చిందనే విషయాన్ని పార్టీ అధినేత్రికి లేఖద్వారా వివరించారు. అయితే రాజగోపాల్ రెడ్డి ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసిన సందర్భంగా రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై వివాదం చెలరేగిన విషయం విధితమే. ఆయన తన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని, తనకు క్షమాపణ చెప్పాలని ఎంపి కోమటిరెడ్డి డిమాండ్ చేశారు.

# డబుల్ బెడ్‌రూమ్ దరఖాస్తుల పరిశీలన

హైదరాబాద్, ఆగష్టు 5: రెండు పడకల గదుల ఇండ్ల దరఖాస్తుల పరిశీలన గురువారం జీహెచ్ఎంసీ సర్కిల్ 18 పరిధిలో ప్రారంభమయింది. ఆన్‌లైన్‌లో డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల కోసం పెట్టుకున్న దరఖాస్తులలోని వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి నివేదిక అందించాలని ప్రభుత్వం ఆదేశించడంతో సర్వే నిర్వహిస్తున్నారు. సర్కిల్ -18 పరిధిలోని బంజారాహిల్స్,జూబ్లీహిల్స్, వెంకటేశ్వరకాలనీ, షేక్‌పేట డివిజన్ల పరిధిలో దరఖాస్తుల పరిశీలన కోసం 31 బృందాలను ఏర్పాటు చేశారు. ఒక్కో బృందంలో ఒక టీమ్ లీడర్‌లో పాటు అసిస్టెంట్ ఉంటారు. ఏరియా వారీగా ఇప్పటికే దరఖాస్తులను విభజించిన అధికారులు 500 దరఖాస్తులను ఒక చోటకు చేర్చి వాటికి డాకెట్ నెంబర్లు కేటాయించారు. వాటిని సేకరించిన అధికారులు దరఖాస్తుదారుల ఇంటికి వెళ్లి వివరాలను సేకరిస్తున్నారు.

డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల కోసం దరఖాస్తులు చేసుకున్న వారి ఇంటికొచ్చి మొబైల్ యాప్‌లో వివరాలను నమోదు చేసుకుంటున్నారు. ఓటర్ ఐడీ కార్డు వివరాలు, అసెంబ్లీ నియోజకవర్గం వివరాలు, కులం,మతం, అడ్రెస్,ఫోన్ నెంబర్లతో పాటు అన్ని వివరాలను యాప్‌లో నమోదు చేసుకుంటున్నారు. ఈ సమాచారాన్ని యాప్‌లో నమోదు చేయడంతో పాటు రిజిస్టర్లలో రాసుకుంటున్నారు. జీహెచ్ఎంసీలోని ఆస్తిపన్ను విభాగం, టౌన్‌ప్లానింగ్, శానిటేషన్, ఎంటమాలజీ, ఇంజినీరింగ్ విభాగాలకు చెందిన సిబ్బంది ఈ సర్వేలో పాల్గొంటున్నారు. సర్వే నివేదికల ఆధారంగా నగరంలోని పలు ప్రాంతాల్లో నిర్మించిన ఇండ్లను లబ్ధిదారులకు లాటరీ ద్వారా కేటాయించేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని తెలుస్తోంది.


తెలంగాణ సారస్వత పరిషత్తు
హైదరాబాదు

ఆహ్వానం



ఆచార్య పాకాల యశోదారెడ్డి సాహితీ పురస్కార ప్రదానం, సంస్మరణ ప్రసంగం

తేది : 2022 ఆగష్టు 8, సోమవారం, ఉదయం 10.30 గంటలకు
వేదిక : డా. దేవులపల్లి రామానుజరావు కళామందిరం, తెలంగాణ సారస్వత పరిషత్తు, తిలక్‌రోడ్, అబిడ్స్, హైదరాబాదు.



సభాధ్యక్షులు
ఆచార్య ఎల్లూరి శివారెడ్డి గారు
అధ్యక్షులు, తెలంగాణ సారస్వత పరిషత్తు

ఆత్మీయఅతిథి
డా. పి. లక్ష్మిరెడ్డి గారు, ప్రొఫెసర్(రి), నిఫ్ట్

పురస్కార సమ్మాన్యులు, ప్రసంగకర్త
శ్రీ కోట్ల వెంకటేశ్వర రెడ్డి గారు
కాళోజీ పురస్కార గ్రహీత

ప్రసంగాంశం
'యశోదారెడ్డి కథల్లో తెలంగాణ మాండలికం'

ఈ కార్యక్రమానికి మిమ్మల్ని సాదరంగా ఆహ్వానిస్తున్నాం.

డా. జె. చెన్నయ్య
ప్రధాన కార్యదర్శి

# విద్యాలయాల్లో వజ్రోత్సవ వేడుకలు

హైదరాబాద్, ఆగస్టు 5: రాష్ట్రంలోని విద్యాలయాల్లో 15 రోజులపాటు స్వతంత్ర్య భారత వజ్రోత్సవ ద్విసప్తాహ వేడుకలు ఘనంగా నిర్వహించాలని విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి సూచించారు. స్వాతంత్ర్య పోరాట యోధులను స్మరి స్తూ వేడుకలు కొనసాగించాలని చెప్పారు. గురువారం తన క్యాంపు కార్యాలయం నుంచి జిల్లా విద్యాశాఖ, జిల్లా ఇంటర్మీడియట్ అధికారులతో ఆమె వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమాల షెడ్యూల్‌ను ప్రకటించారు.

రాష్ట్రంలోని విద్యాసంస్థల్లో 15 రోజులపాటు పండుగ వాతావరణం నెలకొనేలా చూడాలన్నారు. విద్యార్థుల్లో దేశభక్తిని పెంపొందించేలా ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఆగస్టు 8 నుంచి 22 వరకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తామని చెప్పారు.

స్వాతంత్ర్య పోరాటాలు, త్యాగాలు, నాటి జాతీయ నాయకులు, అమరుల వివరాలు నేటి తరానికి తెలిసేలా వక్తృత్వ, వ్యాసరచన పోటీలు, సాం స్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తామని వివరించారు. 10న వజ్రోత్సవ వన మహోత్సవాన్ని నిర్వహించి ప్రతి విద్యాసంస్థలో కనీసం 75 మొకలు నాటాలని సూచించారు. సమావేశంలో ప్రభుత్వ కార్యదర్శి వాకా టి కరుణ, సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ నవీన్ మిట్ట ల్, ఇంటర్ బోర్డు సెక్రటరీ ఉమర్ జలీల్, పాఠశాల వి ద్యా సంచాలకులు దేవసేన పాల్గొన్నారు.

# జాబ్ రాలేదన్న మనస్తాపంతో ఆత్మహత్య చేసుకున్న గ్రాడ్యుయేట్.. వరంగల్ వాసిగా గుర్తింపు

వరంగల్, ఆగస్టు 5: తెలంగాణలోని సికింద్రాబాద్‌లో 22 ఏళ్ల ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్ ఆత్మహత్య చేసుకోవడం కలకలం రేపింది. అతని డెడ్?బాడీని గురువారం రాత్రి పోలీసులు కనుగొన్నారు. సికింద్రాబాద్‌లోని రెజిమెంటల్ బజార్‌లోని ఓ లాడ్జిలో ఈ గ్రాడ్యుయేట్? శవమై కనిపించాడు. ఉద్యోగం దొరక్క, కుటుంబ సభ్యులకు తెలియకుండా చేసిన అప్పుల వల్లే అతడు మనస్తాపానికి గురై ఆత్మహత్యకు పాల్పడ్డట్టు ప్రాథమికంగా తెలుస్తోంది.

కాగా, మృతుడు వరంగల్ జిల్లాకు చెందిన లక్ష్మీసాయిగా పోలీసులు గుర్తించారు. ఇంజినీరింగ్ పూర్తి చేసి ఉద్యోగవేటలో ఉన్నాడని, ఇంటర్వ్యూ కోసం వెళ్తున్నట్టు ఇంటి నుంచి హైదరాబాద్ వచ్చినట్టు తెలుస్తోంది. సికింద్రాబాద్‌లోని గురుద్వారా సాహెబ్ సమీపంలోని ఓ హోటల్‌లో దిగాడు. రెండు రోజులుగా హోటల్?లోని తన గది నుంచి బయటకు రాకపోవడంతో హోటల్ సిబ్బందికి అనుమానం వచ్చింది. దీంతో గురువారం రాత్రి బలవంతంగా తలుపులు తెరిచి చూడగా శవమై కనిపించాడు.

మృతదేహం కుళ్లిపోయిన స్థితిలో ఉండడంతో అతను సోమవారమే చనిపోయి ఉండవచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. డెడ్?బాడీని శవపరీక్ష నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు. ఘటనాస్థలిని సందర్శించిన గోపాలపురం పోలీసులకు అతను రాసిన సూసైడ్ నోట్ లభించింది. అందులో "నేను తిరిగి చెల్లించలేని అప్పు చేశాను. ఎన్నో అబద్ధాలు చెప్పి ఉచ్చులో పడ్డాను. దయచేసి నన్ను క్షమించండి" అని ఉంది.

# ఏపీలో ఎడ్‌సెట్, లాసెట్ ఫలితాలు విడుదల

అమరావతి, ఆగస్టు 5: ఆంధ్రప్రదేశ్ లో ఉన్నత విద్యా మండలి ఇవాళ ఎడ్‌సెట్, లాసెట్ ఫలితాలను విడుదల చేసింది. ఉన్నత విద్యామండలి చైర్మన్ హేమచంద్ర రెడ్డి ఈ ఫలితాలను విడుదల చేశారు. ఎడ్ సెట్లో 96.43 శాతం ఉత్తీర్ణత సాధించారని ఆయన పేర్కొన్నారు. లాసెట్ 3ఏళ్ల కోర్సుకు 90.81శాతం , లాసెట్ 5ఏళ్ల కోర్సుకు 79.51శాతం ఉత్తీర్ణత సాధించగా. రెండేళ్ల పీజీ ఎల్ సెట్?లో 97.24శాతం ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. లాసెట్?లో మహిళలకే అత్యధిక ర్యాంకులు వచ్చాయని ఆయన వెల్లడించారు.

# తెలంగాణ గిరిజన ఆర్థికాభివృద్ధి సంస్థ చైర్మన్‌గా నియమితులైన రామచంద్రనాయక్ కు శుభాకాంక్షలు

## - తెరాస జిల్లా నాయకులు లక్ష్మణ్ నాయక్



ఖమ్మం, ఆగస్టు 5 (నేటినిజం ప్రతినిధి): తెలంగాణ రాష్ట్ర గిరిజన ఆర్థిక అభివృద్ధి సంస్థ చైర్మన్ గా నియమితులైన ఇస్లావత్ రామచంద్ర నాయక్ గారిని తెలంగాణ ఉద్యమకారుడు, ఖమ్మం జిల్లా తెరాస సీనియర్ నాయకులు బాదావత్ లక్ష్మణ్ నాయక్, హైదరాబాదులోని ఆయన నివాసంలో కలిసి శుభాకంక్షలు తెలిపి అభినందించారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ నాయక్ మాట్లాడుతూ రామచంద్రనాయక్ ను ఆ పదవిలో నియమించిన సీఎం కెసిఆర్ కి కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలిపారు. సీఎం మార్గ నిర్దేశంలో గిరిజన సమాజం సంక్షేమం, అభివృద్ధికి పాటు పడుతూ, తెలంగాణ రాష్ట్ర గౌరవం పెంపొందేలా రామచంద్ర నాయక్ వ్యవహరిస్తారని లక్ష్మణ్ నాయక్ ఆకాంక్షించారు.

# మునుగోడు ఉప ఎన్నికల్లో విజయం కాంగ్రెస్ దే.. ఉత్తమ్

నల్గొండ, ఆగస్టు 5: మునుగోడు ఉప ఎన్నికల్లో విజయం కాంగ్రెస్ నే వరిస్తుందని మాజీ టీపీసీసీ చీఫ్, ఎంపీ ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. చండూర్ లో నిర్వహించిన సభలో ఆయన మాట్లాడుతూ? రాజగోపాల్ రెడ్డి పోయినంత మాత్రాన ఏం జరగదన్నారు.రాజగోపాల్ రెడ్డి చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. రాజగోపాల్ రెడ్డి తప్పు చేస్తున్నారన్నారు. బీజేపీ ఓ మతోన్మాద పార్టీ అన్నారు. నల్లగొండ జిల్లాలో 12 సీట్లు కాంగ్రెస్ పార్టే గెలుస్తుందన్నారు. మునుగోడు కార్యకర్తలను తాను అండగా ఉంటానన్నారు. నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీకి కంచుకోట అన్నారు.

# మోడీ - ఈడీ తోక బెదిరింపులకు భయపడం

## - ప్రజా వ్యతిరేక పాలనను ఎండగడ్తాం
## - పుట్టినా.. చచ్చినా వదలని జీఎస్టీ
## - పేదల రక్తం తాగుతున్న ప్రభుత్వాలు
## - ఖమ్మం నగర కాంగ్రెస్ అధ్యక్షుడు మహమ్మద్ జావేద్

ఖమ్మం, ఆగష్టు 5 (నేటినిజం ప్రతినిధి): దేశంలో ప్రధాన ప్రతిపక్షంగా ఉన్న కాంగ్రెస్ పార్టీ మోదీ అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై పోరాటం చేస్తోంది. ఈ నేపథ్యంలోనే ఖమ్మం నియోజకవర్గం కేంద్రంలో పెరుగుతున్న నిత్యావసరాల ధరలు, పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు, అర్థం పర్థం లేని జీఎస్టీ విధానంకు నిరసనగా నగర కాంగ్రెస్ అధ్యక్షుడు మహమ్మద్ జావేద్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున ధర్నా చేశాయి. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువాళ్ళ దుర్గ ప్రసాద్ పాల్గొన్నారు




ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువాళ్ళ దుర్గాప్రసాద్ మరియు నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మొహమ్మద్ జావేద్ మాట్లాడుతూ.. పుట్టిన బిడ్డకు అవసరమయ్యే పాలడబ్బా నుంచి చనిపోయిన వ్యక్తికి స్మశానంలో చేసే కర్మకాండల వరకూ అన్నింటిపైనా జీఎస్టీ విధించి ప్రజల రక్తాన్ని మోదీ ప్రభుత్వం తాగుతోంది. దేశంలోని అన్ని సమస్యలపైనా ప్రజల తరపున గళం వినిపిస్తున్నది, ప్రజల తరపున కొట్లాడుతున్నది కాంగ్రెస్ మాత్రమే అన్నారు. అఖరకు ఆస్పత్రులు, టూరిజంలో భాగంగా చేసే విడిది సదుపాయాలు, తినుబండారాలపై కూడా జీఎస్టీ విధించి సామాన్యులపై మోయలేని భారాన్ని మోదీ ప్రభుత్వం వేస్తోంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల వల్ల సామాన్యుడు చితికిపోతున్నాడు. డాక్టర్ మన్మోహన్ సింగ్ ప్రధానిగా యూపీఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు 2012 - 13లో ఒక మెట్రిక్ టన్ ఎల్ పి జి గ్యాస్ 855 యుఎస్ డాలర్లు ఉన్నసమయంలో కూడా వంట గ్యాస్ ను రూ. 400 నుంచి రూ. 450 మధ్యలోనే అందించింది. నేడు మెట్రిక్ టన్ ఎల్పిజి గ్యాస్ ధర 762 యుఎస్ డాలర్లు ఉన్నప్పటికీ.. సిలండర్ ధర రూ. 1100గా ఉంది. మోదీ ప్రభుత్వం ప్రజల రక్తాన్ని డబ్బు రూపంలో ఎల వీల్చేస్తోందో చెప్పేందుకు ఇదొక్క నిదర్శనం చాలు.

రాష్ట్రంలో కూడా ప్రజా వ్యతిరేక విధానాలు అనుసరించే ప్రభుత్వాలు పాలిస్తున్నాయి. ప్రజా అవసరాలు కూడా వ్యాపార కోణంలో చూస్తున్నారు తప్ప.. సామాన్యుడిని బతికించేలా ఆలోచించడం లేదు. సామాన్యుడి సంక్షేమాన్ని కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు చూడడం లేదు.

మోదీ ప్రభుత్వం విధించే పన్నుల వల్ల వచ్చే సొమ్ములు బడాబాబుల సంస్థలకు సబ్సిడీల రూపంలో వెళుతున్నాయి. మోదీ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రశ్నిస్తున్నారనే సోనియా గాంధీ, రాహుల్ గాంధీలను ఈడీ రూపంలో వెంటాడుతున్నారు. ఇలాంటి తోక ఉపుళ్లకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఏ మాత్రం భయపడరు అని చెప్పారు.

వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించి తిరిగి రాజ్యాంగయుతంగా ప్రజా సంక్షేమ పాలనను అందిస్తుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో, కొప్పెర ఉపేందర్, కార్పొరేటర్లు సైదులు నాయక్, పల్లెబోయిన చంద్రం, మాజీ కౌన్సిలర్లు వడ్డెబోయిన నర్సింహారావు, పాలకుర్తి నాగేశ్వరావు, రఘునాథపాలెం మండల బాధ్యులు దిదిశాల చిన్న వెంకటేశ్వర్లు, హరిసింగ్, కొంటెముక్కల నాగేశ్వరరావు, గజ్జి సూరిబాబు, వెనిగళ్ళ సత్యనారాయణ, సాధు శంకర్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, ఖమ్మం పార్లమెంట్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సంతోష్, మైనార్టీ నాయకులు సయ్యద్ గౌస్, అబ్బాస్, మహమూద్, ఆహాద్ ముజాహిద్, శ్రీశైలం యాదవ్, బాణాల లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

# కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఏమైంది..?




## - రాజ్యసభలో ఎంపీ వద్దిరాజు
## - సమాధానం దాటవేసిన కేంద్రం
## - ప్రజల మనోభావాలకు పాతర

న్యూఢిల్లీ ఆగష్టు 5: తెలంగాణ రాష్ట్రంలో దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ అంశం మరోసారి రాజ్యసభలో ప్రస్తావనకు వచ్చింది. శుక్రవారం సభలో జరిగిన ప్రశ్నోత్తరాల సమయంలో ఎంపీ వద్దిరాజు రవిచంద్ర కేంద్రాన్ని రైల్వే సంబంధిత అంశాలపై ప్రశ్నించారు. కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ అంశంతో పాటు తెలంగాణ రాష్ట్రంలోని రైల్వే స్టేషన్ల పునరుద్ధరణ కోసం ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారని సభలో ప్రశ్నను లేవనెత్తారు. ఈ అంశం రాష్ట్రాల పునర్విభజన చట్టంలో కూడా పొందు పర్చారని.. తమ పార్టీ అధినేత, ముఖ్యమంత్రి కేసీఆర్ కూడా దీనిపై కేంద్రానికి పలు దఫాలుగా విజ్ఞప్తులు చేశారని రవిచంద్ర గుర్తు చేశారు. చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న ఈ సమస్య పై సమాధానం చెప్పాలని ఆయన రాజ్యసభలో కేంద్రాన్ని డిమాండ్ చేశారు. ఈ ప్రశ్నపై కేంద్ర రైల్వే మంత్రి అశ్వనీ వైష్ణవ్ సమాధానాన్ని దాటవేశారు. దీనిపై ఎంపీ వద్దిరాజు రవిచంద్ర మాట్లాడుతూ.. కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ అంశం తెలంగాణ ప్రజల మనోభావాలతో ముడిపడి ఉందన్నారు. రాష్ట్రాల పునర్విభజన చట్టంలో పేర్కొన్న అంశంపై సమాధానం ఇవ్వడానికి మోడీ ప్రభుత్వం ఎప్పటిలాగే నిరాకరించిందని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రం పట్ల, ఇక్కడి ప్రజల పట్ల కేంద్రానికి ఏ మాత్రం చిత్తశుద్ధి లేదనేది మరోసారి స్పష్టమైందని అన్నారు. రాజ్యసభలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు కూడా ప్రభుత్వం సమాధానం చెప్పకుండా పారిపోతోందని ఆయన ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం తన వైఖరి మార్చుకుని తెలంగాణ ప్రజల ఆకాంక్షను గౌరవించాలని రవిచంద్ర కోరారు.

# దళిత బంధు ఒక పథకం మాత్రమే కాదు.. ఉద్యమం..!

## -రాష్ట్ర ఆర్థిక, వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్ రావు.

సంగారెడ్డి ఆగస్ట్ 5 (నేటి నిజం ప్రతినిధి) దళిత బంధు ఒక పథకం మాత్రమే కాదని, అదొక ఉద్యమం అని ఆర్థిక, వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్ రావు అన్నారు. దళితుల అభ్యున్నతి కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ ఒక గొప్ప కార్యక్రమాన్ని ప్రారంభించారని అన్నారు. వాసాలమర్రిలో దళితబంధు ప్రారంభించి ఏడాది పూర్తయిన సందర్భంగా సంగారెడ్డి జిల్లా, అందోల్ నియోజకవర్గం బుద్దాయిపల్లి దళిత బంధు లబ్ధిదారులు శుక్రవారం అరణ్య భవన్ లో ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ ఆధ్వర్యంలో మంత్రి హరీష్ రావు గారిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. సీఎం కేసీఆర్ వల్ల తాము ఈరోజు మంచి స్థాయికి చేరుకున్నట్లు మంత్రికి వివరించారు. లబ్ధిదారులు పొందిన గేదెల ద్వారా వచ్చిన జున్నును మంత్రికి తినిపించి సంబురం పంచుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి హరీశ్ రావు మాట్లాడుతూ.. దళిత బంధు ప్రకటించి ఏడాది కావడంతో పండుగ వాతావరణం నెలకొంది అన్నారు. లబ్ధిదారులు ఈరోజు ఉపాధి పరంగా నిలదొక్కుకోవడం సంతోషకరం అన్నారు. దళిత బందు మీద ఉన్న అనుమానాలు పటాపంచలు అయ్యాయని, అన్ని నియోజకవర్గాల్లో ప్రారంభం అయ్యింది అన్నారు. దశల వారీగా రాష్ట్రంలో అర్హులైన దలితులందరికీ దళిత బంధు అందించాలనేది సీఎం కేసీఆర్ సంకల్పం అన్నారు. దేశంలో మరే ఇతర రాష్ట్రాల్లో లేని విధంగా ఇక్కడ పథకం అమలు జరుగుతున్నారు. దళితుల ఎదుగుదలకు తోడ్పడాలని, డైట్, శానిటేషన్, వైన్స్ తదితర టెండర్లలో రిజర్వేషన్ కల్పించినట్లు చెప్పారు. దళిత కుటుంబాలకు దళిత బంధు ఏడాది పూర్తయిన సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వ తోడ్పాటును అందిపుచ్చుకుని ఉన్నత శిఖరాలకు చేరాలని ఆకాంక్షించారు. ఎమ్మెల్యే క్రాంతి మాట్లాడుతూ.. దళితుల ఎదుగుదలకు గతంలో ఏ ప్రభుత్వం చేయని గొప్ప కార్యాన్ని సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలోని టి ఆర్ ఎస్ ప్రభుత్వం చేసిందని అన్నారు. దళితబందు అనే బృహత్తర పథకం తీసుకొచ్చి మా బతుకుల్లో మార్పు తెచ్చిండు.. అణగారిన వర్గాల జీవితాల్లో వెలుగులు నింపిండు.. ఆ వర్గం బతుకులనే మార్చేసిండు అని చెప్పారు.



తమ జీవితాలింతే ఇక మారవేమో అనుకున్నాము కానీ సీఎం కేసీఆర్ తీసుకొచ్చిన దళితబంధుతో మా నసీబ్ మారిపోయిందంటున్నారు. ప్రభుత్వం చేసిన ఈ సాయానికి దళితవర్గం అంతా రుణపడి ఉంటుందన్నారు. ఈ పథకం అమలులో ప్రత్యేక చొరవ సీఎం కేసీఆర్, మంత్రి హరీష్ రావుకు.. ఎమ్మెల్యే క్రాంతికిరణ్, నియోజకవర్గ ప్రజలు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో జాగృతి నాయకులు బిక్షపతి, వట్ పల్లి జెడ్ పి టి సీ పత్రి అపర్ణ, వరం అధ్యక్షులు వీరారెడ్డి, మున్సిపల్ చైర్మన్ గూడెం మల్లయ్య, నాయకులు సాయి కుమార్, విఠల్ , సదానందం, దళిత బందు లబ్దిదారులు పాల్గొన్నారు.

# వృద్ధ దంపతుల ఆత్మహత్య

అమరావతి, ఆగష్టు 5: విజయవాడలో వాంబే కాలనీకి చెందిన వృద్ధ దంపతులు ఆత్మహత్య చేసుకున్నారు. కొండయ్య, మైసమ్మ అనే దంపతులు వాంబేకాలనీలో రెండో బ్లాక్‌లో నివాసముంటున్నారు. రెండురోజులుగా బయటకు రాకపోవడంతో అనుమానం వచ్చిన స్థానికులు వారి ఇంటి కిటికీల నుంచి చూడగా విగతజీవులుగా ఉన్నారు. వెంటనే స్థానికులు పోలీసులకు సమాచారం అందజేశారు. దంపతుల మృతిపై పోలీసులు ఆరా తీస్తున్నారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# అంగరంగ వైభవంగా శ్రీవారి బ్రహ్మోత్సవాలు : టీటీడీ చైర్మన్



తిరుపతి, ఆగష్టు 5: సెప్టెంబర్ 27 నుంచి అక్టోబర్ 5వ తేదీ వరకు నిర్వహించనున్న శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తామని టీటీడీ చైర్మన్ వైవి సుబ్బారెడ్డి వెల్లడించారు. అన్నమయ్య భవనంలో ఈవో ధర్మారెడ్డి, జిల్లా కలెక్టర్ రమణా రెడ్డి తో కలసి బ్రహ్మోత్సవాల ఏర్పాట్ల పై సమీక్ష నిర్వహించారు. అనం తరం ఆయన మీడియాతో మాట్లాడారు . రెండున్నరేళ్ల తర్వాత బ్రహ్మోత్సవాలు నాలుగు మాడ వీధుల్లో నిర్వహిస్తుండటం ,పెరటాశి మాసం రావడంతో భక్తులు భారీగా వస్తారని అంచనా వేసినట్లు తెలిపారు.

బ్రహ్మోత్సవాలకు హాజరయ్యే భక్తులు మాస్క్ తప్పని సరిగా ధరించాలన్నారు . తిరుమల , అలిపిరి లో భక్తుల కోసం తాత్కాలిక వసతి ఏర్పాట్లు చేస్తామన్నారు . సెప్టెంబరు 26న అంకురార్పణ. 27న సాయంత్రం 5.45 నుంచి 6.15 గంటల మధ్య మీన లగ్నంలో ధ్వజారోహణం, ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వం తరపున పట్టువస్త్రాల సమర్పణ కార్యక్రమం ఉంటుందని వెల్లడించారు. అక్టోబరు 1న గరుడ సేవ, 2న స్వర్ణరథం, 4న రథోత్సవం, 5న చక్రస్నానంను పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు.

ఈ ఉత్సవాల్లో సామాన్య భక్తులకు పెద్దపీట వేస్తూ సర్వదర్శనం మాత్రమే అమలు చేస్తున్నామని అన్నారు. ఆర్జిత సేవలు, శ్రీవాణి, వీఐపీ బ్రేక్ దర్శనాలు, రూ.300/- ప్రత్యేక ప్రవేశ దర్శనం, వృద్ధులు, దివ్యాంగులు, చంటిపిల్లల తల్లిదండ్రులకు ప్రత్యేక దర్శనం తదితర ప్రివిలేజ్డ్ దర్శనాలు రద్దు చేస్తున్నామని వివరించారు. 5 వేల మంది పారిశుద్ధ్య కార్మికులను అదనంగా ఏర్పాటు చేసి పరిశుభ్రతను మరింత మెరుగుపరచనున్నట్లు చైర్మన్ వెల్లడించారు.

# ఎస్ఐ పరీక్షకు ఏర్పాట్లు పూర్తి... నిమిషం ఆలస్యమైనా అనుమతిలేదు .



సంగారెడ్డి ఆగస్టు 5 (నేటి నిజం ప్రతినిధి) జిల్లాలో ఈ నెల 7న నిర్వహించే ఎస్ఐ ప్రిలిమినరీ రాతపరీక్షకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు సంగారెడ్డి జిల్లా ఎస్పీ రమణ కుమార్ శుక్రవారం ఒక ప్రకటన లో తెలిపారు . జిల్లాలో ఎస్ఐ పరీక్ష కోసం 10 సెంటర్లు ఏర్పాటు చేశారు గీతం ఇంజనీరింగ్ కాలేజీ, జేయన్ టి యూ ఇంజనీరింగ్ కాలేజీ సుల్తానపూర్ నందు రెండు సెంటర్లు, ఎల్లంకి ఇంజనీరింగ్ కాలేజీ, యంయన్ఆర్ మెడికల్ఢఇంజనీరింగ్ కాలేజీ, సంగారెడ్డి లోని సెంట్ అంతోనీ జూనియర్ కాలేజీ , సెంట్ అంతోనీ హై స్కూల్, తార డిగ్రీ కాలేజీ , ఎల్లంకి డిగ్రీ కాలేజీ, శాంతి నగర్ సంగారెడ్డి నందు ఏర్పాటు చేశామని, 5766 మంది అభ్యర్థులు పరీక్ష రాయనున్నారని ఆయన తెలిపారు. ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పరీక్ష కొనసాగుతుందన్నారు. రాత పరీక్షకు హాజరయ్యే అభ్యర్థుల నుంచి బయోమెట్రిక్ అటెండెన్స్ తీసుకుంటారని, ఇందుకోసం ఇన్విజిలేటర్లకు సాయంగా శిక్షణ పొందిన కానిస్టేబుళ్లను నియమించామన్నారు. ఎస్ఐ అభ్యర్థులకు సాంకేతిక సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. బయోమెట్రిక్ సమస్య తలెత్తితే ఫింగర్ ప్రింట్ తీసుకునేందుకు టెక్నీషియన్ ను అందుబాటులో ఉంచుతామని చెప్పారు. అభ్యర్థులను పరీక్ష కేంద్రంలోకి గంట ముందే అనుమతిస్తారని, ఒక్క నిమిషం ఆలస్యమైనా లోపలికి అనుమతించమని పేర్కొన్నారు. అభ్యర్థులు పరీక్ష కేంద్రాల్లోకి ఎలక్ట్రానిక్ వస్తు వులు, సెల్ ఫోనులు తీసుకురావొద్దని, పరీక్ష కేంద్రాల వద్ద వారి వస్తువులు బద్రపరుచుకోవటం కొరకు క్లోక్ రూమ్ సదుపాయం కల్పించటం లేదని ఆయన చెప్పారు. ఒక పాస్ పోర్ట్ సైజ్ ఫొటో హాల్ టికెట్ లో క్రింది భాగం లో అతికించుకొని రావాలని, బ్లూ లేదా బ్లాక్ పెన్ను మాత్రమే తీసుకురావాలని సూచించారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుందని, ఎవరైనా ఇబ్బందులు కలిగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

జిల్లాలో పరీక్షకు పూర్తిస్థాయి ఏర్పాట్లు చేసినట్టు తెలిపారు. అభ్యర్థులకు ఎక్కడా ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటున్నామని. ప్రతి సెంటర్ వద్ద పోలీసు పటిష్ట బందోబస్తు ఉంటుందని అన్నారు. పరీక్ష కేంద్రానికి ఒక్క నిమిషం ఆలస్యమైనా అనుమతించేది లేదని. అభ్యర్థులు ముందుగానే సరీక్షా కేంద్రానికి చేరుకోవాలని సూచించారు. హాల్ టికెట్ లో అన్ని వివరాలు సరిచూసుకుని దానిలో వున్న సూచనలను పాటించాలని తెలిపారు. ఈ పరిక్షల నోడల్ అధికారిగా జహీరాబాద్ డి యస్ పి.వి. రఘు ను నియమించారు.

# కామన్వెల్త్ గేమ్స్‌లో మరో పతకం ఖాయం.. పారా టేబెల్ టెన్నిస్‌లో ఫైనల్‌కి ఇండియా

హైదరాబాద్, ఆగష్టు 5:కామన్వెల్త్ గేమ్స్‌లో భారత్‌కి మరో పతకం ఖాయమైంది. ఈ రోజు (శుక్రవారం) పారా టేబుల్ టెన్నిస్‌లో పోటీపడిన భవీనా ఇంగ్లాండ్‌కి చెందిన సు బెయిలీని ఓడించి ఫైనల్‌కి చేరింది. 11-6, 11-6, 11-6 తేడాతో గెలిచిన భవీనా సెమీస్ నుంచి ఫైనల్స్ కి దూసుకెళ్లింది. దీంతో భారత్ ఖాతాలో మరో మెడల్ చేరడం కూడా ఖాయమైంది. బర్మింగ్‌హామ్ వేదికగా 8 రోజుల నుంచి జరుగుతున్న ఈ కామన్వెల్త్ గేమ్స్‌లో భారత్ అథ్లెట్లు మెరుగైన ప్రదర్శన కనబరుస్తున్నారు.

ఇప్పటికే వెయిట్‌లిఫ్టింగ్, బాక్సింగ్, లాన్ బౌల్స్ తదితర ఈవెంట్లలో భారత్‌కి పతకాలు దక్కాయి. ఈ క్రమంలో ఇప్పటికే 20 మెడల్స్‌ని ఖాతాలో వేసుకున్న భారత్.. పతకాల పట్టికలో 7వ స్థానంలో కొనసాగుతోంది. ఇందులో ఆరు బంగారు పతకాలు, ఏడు రజతాలు, ఏడు కాంస్య పతకాలు ఉన్నాయి.



